# మంచి కంపెనీలో

మా ఉద్యోగులకు, వినియోగదారులకు మరియు
వ్యాపార భాగస్వాముల కొరకై హెర్షే యొక్క నిబద్ధత



HERSHEY

ప్రవర్తనా నియమావళి

# నాయకత్వం నుండి ఒక సందేశం

**ప్రియమైన మిత్రులారా,**

హెర్షే గొప్ప వారసత్వాన్ని మేము ప్రతిబింబించే విధంగా, గత 120 సంవత్సరాల కాలంలో అనేక విజయాలు మరియు ముఖ్యమైన సంఘటనలు ఉన్నాయి. మేము పొందిన మా వినియోగదారుల మరియు మాతో వ్యాపారం చేసే వారి నమ్మకం ఎప్పుడు పొందామో మీరు కచ్చితంగా ఇదీ అని గుర్తించలేరు, ఎందుకంటే ఇది ఒక రోజులో జరిగింది కాదు. ప్రజలు మా ఉత్పత్తుల నాణ్యతను కనుగొనడం–ఇది సంవత్సరాల కాలంలో–నిజంగా దశాబ్ధాల కాలంలో సంభవించింది.

మా అత్యంత విలువైన ఆస్తులలో నమ్మకం ఒకటి.  ఇంకా ఇది చాలా సున్నితమైన వాటిలో ఒకటి. మేము ఎంతో కష్టపడి సంపాదించిన నమ్మకమంతా ఒక్క సంఘటన, ఒక్క వార్తా కథనం, ఒక్క అజాగ్రత్త వ్యాఖ్య వలన పోవచ్చు. అందువల్ల మేము మా వ్యాపారాన్ని నిర్వహించే పద్ధతి మేము అమ్మే ఉత్పత్తుల అంత ముఖ్యమైంది. మా ప్రవర్తనా నియమావళి మాకు వనరులను మరియు మేము బాధ్యతాయుతంగా మా వ్యాపారాన్ని నిర్వహించటానికి, నైతిక నిర్ణయాలు తీసుకోవటానికి ... నమ్మకాన్ని నిలబెట్టుకోవటానికి అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.

మా నియమావళిని చదవమని మరియు మీ చర్యల మార్గనిర్దేశం కొరకు ఉపయోగించుకోమని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము. మీరు చేసే అన్నిటిలో మంచిని చేయటానికి మరియు మిల్టన్ హెర్షే యొక్క గొప్ప వారసత్వం పట్ల విశ్వాసంతో ఉండటానికి గట్టిగా ప్రయత్నించండి. మీకు ఒక ఆందోళన కలిగినా లేదా ఏదైనా తప్పుగా కనిపించినా గట్టిగా మాట్లాడండి, మరియు మీరు చేయవలసిన మంచి విషయాన్ని గురించి మీకు ఏది సరయినదో కచ్చితంగా తెలియకపోతే, మార్గనిర్దేశనం కోసం ఏ సమయంలోనైనా అడగండి.

మేము కలిసిమెలిసి సాధించిన అన్ని విజయాలకు గర్వపడుతున్నాము మరియు ఈ గొప్ప సంస్థను నడుపుతున్నందుకు అణకువతో ఉన్నాము. మేము, కలిసిమెలిసి, ఒక సానుకూల భిన్నత్వాన్ని కొనసాగిస్తామని మాకు తెలుసు.



**మిచేల్ బక్**
ప్రెసిడెంట్ మరియు సిఇఒ
**హెర్షె కంపెనీ**

# మా వారసత్వం

తమ బ్రాండ్లు మరియు సంస్థలలో వినియోగదారుల విధేయతను మరియు విశ్వాసాన్ని పొందడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కానీ హెర్షే బ్రాండ్? మా ప్రజలు, మా ఉత్పత్తి, మా వారసత్వం? ఒక వ్యక్తి యొక్క దృక్పథం మరియు ప్రతిష్ఠలకు ధన్యవాదాలు, వారు ఇప్పటికే అందరికీ బాగా పరిచయస్తులుగా మరియు అందరూ బాగా ఇష్టపడేవారుగా ఉన్నారు.

నిరాడంబరమైన ఆరంభం నుండి, మిల్టన్ హెర్షే కంపెనీ ఒక సంస్థను, ఒక కమ్యూనిటీని మరియు ఒక కలను ప్రారంభించింది. నేడు, మేము 80 కంటే ఎక్కువ ప్రసిద్ధమైన మరియు ప్రపంచ బ్రాండ్లను ఉత్పత్తి చేసే ఒక సంస్థగా ఉన్నాము, మరియు ప్రపంచవ్యాప్తంగా 21,000 కంటే ఎక్కువ విశిష్టమైన ప్రజలను చేర్చుకోడానికి మా ప్రియమైన పెన్సిల్వేనియా సరిహద్దులను దాటి మా "కమ్యూనిటీ" విస్తరించింది.

మేము ఏమి తయారు చేస్తామనేదే కాదు, మేము ఏమి చేస్తాము అనేది కూడా ప్రజలకు తెలుసు. మేము నివసిస్తున్న మరియు పని చేస్తున్న కమ్యూనిటీలలో సామాజిక స్పృహను కలిగియుండటం కోసం మరియు మెరుగైన జీవితాలను తిరిగి సృష్టించడానికి ఖ్యాతిని ఏర్పరిచాము. మిల్టన్ హెర్షే స్కూల్ ద్వారా ఉజ్జ్వలమైన భవిష్యత్తును ఏర్పరచటం మరియు అన్నివైపుల నుండి వచ్చిన పిల్లల మనస్సులకు పుష్టికలిగించడం నుండి, కోకో వ్యవసాయ కమ్యూనిటీలను సాధికారంగా చేయడాన్ని, మిల్టన్ హెర్షే వారసత్వం సహనంతో భరిస్తుంది.

1894 నుండి ప్రపంచంలోకి మంచితనాన్ని మేము కలిసిమెలిసి తీసుకువస్తూ ఉన్నాము. మా కథ ఒక చాక్లెట్ బార్‌తో ప్రారంభమైంది, కానీ అది అక్కడతో ముగియలేదు. మిల్టన్ హెర్షే "మంచిని చేయటం ద్వారా మంచిగా ఉండండి" అనేదాన్ని నమ్ముతారు. ఇంకా మేము ప్రతి రోజూ ఏదో ఒక మెరుగైన దాన్ని తయారుచేస్తున్నాము, అది ప్రజలలో మరియు కమ్యూనిటీలలో పెట్టుబడి పెట్టటానికి ఒక క్రొత్త ఉత్పత్తి లేదా ఒక క్రొత్త అంతర్జాతీయ సృజనాత్మకత కావచ్చు.

### బ్రాండ్ హామీ

## ప్రపంచంలోకి మంచితనాన్ని తీసుకురావటం

### నమ్మటానికి కారణాలు

**మేము చేసే ప్రతిదానిలో అనంతమైన మరియు హృదయపూర్వక మంచితనం స్పష్టమైంది:**

**మా బ్రాండ్లు: రుచికరమైన ఉత్పత్తులు మరియు నిమగ్నమయ్యే అనుభవాలు.**

**మా కారణాలు: మేము స్పృశించే పిల్లల మరియు కమ్యూనిటీల జీవితాలను మెరుగుపరచడం.**

**మా ప్రజలు: నిబద్ధత కలిగిన, కరుణామయులైన ఉద్యోగులు.**

# విషయ సూచిక


**నాయకత్వం నుండి ఒక సందేశం** **1**

మా వారసత్వం **2**

**మేము మా నియమావళి పట్ల గర్వపడతాము** **4**
- ఇక్కడ ప్రారంభించండి 4
- మీ బాధ్యతలను గురించి తెలుసుకోండి 6
- భయం లేకుండా మాట్లాడండి 6
- సహాయం కోసం ఎక్కడికి వెళ్ళాలో తెలుసుకోండి 7

**మేము నీతివంతమైన పనిప్రదేశాన్ని ప్రోత్సహిస్తాము** **8**
- ఇతరులను గౌరవిస్తాము 8
- సురక్షితమైన హెర్షెను ప్రోత్సహిస్తాము 10
- మానవ హక్కులను సమర్థిస్తాము 11

**ఇతరుల పట్ల మా బాధ్యతను మేము అర్థం చేసుకుంటాము** **12**
- ఉత్పత్తి నాణ్యతను మరియు భద్రతను కాపాడుతాము 12
- వ్యక్తిగతమైన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాము 14
- మా భాగస్వాములను గౌరవిస్తాము 15

**మేము సరియైన దానినే చేస్తాము** **16**
- లంచం ఎప్పుడూ ఇవ్వొద్దు 16
- బహుమతులు మరియు వినోదం గురించిన నియమాలను తెలుసుకోండి 18
- న్యాయంగా పోటీపడండి 19
- బహిర్గతం కాని సమాచారం ద్వారా వ్యాపారాన్ని జరపవద్దు 20
- కచ్చితమైన రికార్డులను నిర్వహించండి 21
- దిగుమతి, ఎగుమతి మరియు వర్తక అనువర్తిత నిబంధనలను పాటించండి 22

**మా సంస్థను కాపాడుతాము** **23**
- మా ఆస్తులను రక్షిస్తాము 23
- ప్రయోజనాల సంఘర్షణను నివారిస్తాము 25
- మా సంస్థ తరఫున మాట్లాడము 26

**మేము మంచి ప్రపంచ పౌరులము** **27**
- మంచి కార్యనిర్వాహకునిగా ఉంటాము 27
- మంచితనాన్ని పంచుతాము మరియు వైవిధ్యాన్ని చూపుతాము 29

మా మంచితనాన్ని మేము నమ్ముతాము **30**

# మేము మా నియమావళి పట్ల గర్వపడతాము

ఇక్కడ ప్రారంభించండి

మీ బాధ్యతలను గురించి తెలుసుకోండి

భయం లేకుండా మాట్లాడండి

సహాయం కోసం ఎక్కడికి వెళ్ళాలో తెలుసుకోండి

## ఇక్కడ ప్రారంభించండి

**మేము ఎవరము మరియు మాకు ఏది ముఖ్యమనేది మా నియమావళి ప్రతిబింబిస్తుంది.**

మాకు వర్తించే చట్టాలు, నిబంధనలు మరియు సంస్థ విధానాల యొక్క అవలోకనాన్ని మరియు మేము చేసే పనిని ఇది తెలియచేస్తుంది, కానీ ఇది అంతకంటే ఎక్కువగానే చేస్తుంది. ఇది మా భాగస్వామ్య విలువల ఆధారంగా రూపొందించబడుతుంది. అందుకే, ప్రతి ఉద్యోగి మరియు బోర్డ్ సభ్యుడు మా నియమావళిని అనుసరించటాన్ని మేము పరిగణనలోకి తీసుకుంటాము మరియు మా స్థానంలోకి వచ్చిన ఇతరుల నమ్మకాన్ని కాపాడుకునే నిర్ణయాలను తీసుకుంటాము. మా సంప్రదింపుదారులు, పంపిణీదారులు, సహ-తయారీదారులు మరియు సరఫరాదారులు, అలాగే మా అనుబంధ సంస్థలు మరియు ఉమ్మడి వెంచర్ భాగస్వాములతో సహా మా వ్యాపార భాగస్వాముల నుండి కనీస స్థాయిలో మంచిని ఆశిస్తాము–సమగ్రత యొక్క మా ఉన్నత ప్రమాణాల గురించి వారికి తెలియచేయవలసిన బాధ్యత మాకు ఉందని మేము అర్థం చేసుకుంటాము మరియు మా విలువలను మరియు నిర్వహించే సూత్రాలలో దేనినైనా ఉల్లంఘించమని మేము అడగలేము.

మా నియమావళి ఒక గొప్ప సాధన సంపత్తి, కానీ అది మీరు ఉద్యోగంలో ఎదుర్కొనే ప్రతి పరిస్థితినీ కవర్ చేయదు, కాబట్టి మీరు చేసే ప్రతిదానిలోనూ సరైన నిర్ణయాన్ని ఉపయోగించటం మరియు మీకు సరియైన చర్యాక్రమం గురించి ఎప్పుడైనా అనుమానం వస్తే సహాయాన్ని అభ్యర్థించటం అనేది ముఖ్యం.

# కచ్చితంగా లేరా? మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి:

అది మన విలువలను ప్రతిబింబిస్తుందా?

హెర్షేకు మరియు నా సహోద్యోగులకు ఇది మంచిదేనా?

ప్రతి ఒక్కరికీ దీని గురించి తెలిసిఉంటే, నాకు బాగుంటుందా?

ఈ ప్రశ్నలన్నిటికీ మీరు **"అవును"** అని సమాధానం ఇస్తే, మీరు ముందుకు కొనసాగడం బహుశా సురక్షితం కావచ్చు. కానీ వీటిలో దేనికైనా **"లేదు"** లేదా **"కచ్చితంగా చెప్పలేను"** అనే సమాధానం మీరు ఆగిపోవటానికి మరియు పునరాలోచన చేయటానికి కారణం కావాలి. ఏ సందర్భంలో అయినా, ఏ పరిస్థితులలో అయినా – సహాయం అడగటానికి ఇది ఎల్లప్పుడూ సరైనదే.

# అయితే ఏమి చేయాలి?

***మా నియమావళిలో ఉన్నదానికి మరియు నేను పని చేసే దేశంలోని చట్టాలకు మధ్య విభేదం ఉంది. ఏమి చేయాలనే విషయంలో నేను కచ్చితంగా లేను.***

కచ్చితమైన అవసరాన్ని అనుసరించటం అనేది ఉత్తమ విధానం, మరియు అది స్పష్టంగా లేకపోతే, న్యాయ విభాగం నుంచి సలహాను కోరండి.

## మీ బాధ్యతలను గురించి తెలుసుకోండి

### మా మంచి పేరు మీ చేతుల్లో ఉంది.

మీరు ఏ ఉద్యోగం చేస్తున్నా లేదా మీరు దాన్ని ఎక్కడ చేస్తున్నా, మీరు హెర్షెగా ఉంటారు. ప్రతి వ్యాపార సంబంధాన్ని, ప్రతి లావాదేవీని మరియు ప్రతి ఉత్పత్తిని మీరు చూసే పద్ధతిలోనే ఆలోచించండి, మరియు మీ చర్యలు ఎల్లప్పుడూ మా విలువలను ప్రతిబింబించేలా ఉన్నాయని నిర్ధారించుకోండి. మా నియమావళిని మరియు విధానాలను, అలాగే, మీరు పని చేసే దేశం (లేదా దేశాల) లోని చట్టాలను మరియు నిబంధనలను పాటించండి, మరియు మేము నిర్మించినదాన్ని రక్షించండి. ఇంకా, మీకు కేటాయించిన శిక్షణను పూర్తిచేయండి–మీ నుండి ఆశిస్తున్న విషయంలో మీరు ఎప్పటికప్పుడు నవీనంగా ఉండడానికి ఇది ఒక ఉత్తమ మార్గం.

మీరేదైనా అక్రమమైన లేదా అనైతికమైనదాన్ని చూసినా లేదా అనుమానించినా, దాన్ని మరొక పద్ధతిలో చూడటం లేదా ఎవరో ఒకరిని నిర్వహించమనటం సులభంగానే కనిపించవచ్చు–కానీ దుష్ప్రవర్తన మనందరినీ ప్రభావితం చేస్తుంది. రిపోర్ట్ చేయనంత చిన్నదిగా ఏ ఆందోళన ఉండదు. మీ ఆందోళనలను సత్వరమే పంచుకోండి మరియు ఏ అంతర్గత విచారణలోనైనా సంపూర్ణంగా మరియు నిజాయితీగా సహకరించండి. మా నియమావళిని ఉల్లంఘించే ఎవరైనా సరే హెర్షెలో ఉద్యోగ సమాప్తితో సహా సంస్కరణాచర్య వరకు ఎదుర్కోవచ్చునని తెలుసుకుని ఉండండి.

మీరు ప్రజలను నిర్వహిస్తుంటే, మీకు ఒక గొప్ప బాధ్యత కూడా ఉంది. ఒక ఉదాహరణతో నడిపించటం ద్వారా , మీ బృంద సభ్యులకు నియమావళి ఒక వనరని మరియు మీరు చేసే, మీరు ఇతరుల నుండి ఆశించే దాని మధ్య ఎటువంటి వ్యత్యాసం లేదని వారు తెలుసుకున్నారని నిర్ధారించుకోండి. ఉద్యోగులు తమ ప్రశ్నలు మరియు ఆందోళనలతో ముందుకు రావటంలో సౌకర్యంగా ఉన్నామన్న భావనను కలిగివున్న పని ప్రదేశ విధానాన్ని సృష్టించండి, మరియు వారు సమస్యలను లేవనెత్తినప్పుడు వారికి తోడ్పాటునివ్వండి. మీ మీద మంచి నమ్మకంతో ఆందోళనలను పంచుకుంటున్న ఉద్యోగులకు వ్యతిరేకంగా ఎప్పుడూ ప్రతీకారం తీర్చుకోవద్దు మరియు ఇతరుల వల్ల వచ్చే ప్రతీకారాలను అడ్డుకోండి.

## భయం లేకుండా మాట్లాడండి

### మేము ప్రతీకారాన్ని సహించము.

ముందుకు వచ్చి మీ ఆందోళనలను మాతో పంచుకునేందుకై మీకు ధైర్యం అవసరమవుతుందని ఒక సంస్థగా మాకు తెలుసు. కార్పోరేట్ కార్యకలాపాల గురించి ప్రశ్నలను లేదా ఆందోళనలను లేవనెత్తే ఎవరికి వ్యతిరేకంగానయినా మేము ప్రతీకారం తీర్చుకోబోము లేదా ప్రతీకారాన్ని అనుమతించబోము. ఒక సంభావ్య దుష్ప్రవర్తన లేదా చట్ట ఉల్లంఘనల గురించి మాకొక మంచి నమ్మకమైన రిపోర్టు తయారుచేసేవారికి, లేదా ఒక ప్రభుత్వ అధికారికి, లేదా దుష్ప్రవర్తన గురించిన లేదా చట్ట ఉల్లంఘన గురించిన విచారణలో తోడ్పడేవారికి వ్యతిరేకంగా మేము ప్రతికారం తీర్చుకోబోము.

మీరు ఎవరిని సంప్రదిస్తున్నారనేదానితో సంబంధం లేకుండా, మీరు సరైన పని చేస్తున్నారని మీరు నమ్మకంగా ఉండవచ్చు మరియు మీ ఆందోళన సత్వరమే మరియు తగిన విధంగా సంబాళించబడుతుంది. మేము సమస్యను పరిష్కరించేందుకై అవసరం ఉన్న వారికి మాత్రమే సమాచారాన్ని వెల్లడిస్తూ, దుష్ప్రవర్తన రిపోర్టులను దర్యాప్తు చేస్తాము.

## మీరే హెర్షే

## అయితే ఏమి చేయాలి?

***ఒకరు మా నియమావళిని ఉల్లంఘిస్తున్నారని నేను అనుమానిస్తున్నాను–కానీ నేను కచ్చితంగా చెప్పలేను. నేను నా ఆందోళనలను నాలోనే ఉంచుకోవాలా?***

వద్దు. మీరు ఒక ఉల్లంఘన జరిగిందని అనుమానిస్తే, ఎంతో కొంత చెప్పండి. వేచి చూడటం మరియు ఇతరులకు లేదా కంపెనీకి ప్రమాద హానిని కలిగించడంకంటే సమస్య వున్నట్లు తెలపడం ఉత్తమం. "మంచి నమ్మకంతో" రిపోర్ట్ చేయటమంటే, దర్యాప్తు తరువాత మీరు పొరబడ్డారని రుజువయినా కూడా, మీరు నిజమని నమ్మే సమాచారంతో నిజాయితీగా మీరు ముందుకు వస్తున్నారని అర్థం.

***సంస్కృతిపరంగా, నాయకత్వ స్థానంలో ఉన్న ఎవరి గురించి అయినా ఒక ఆందోళనను రిపోర్ట్ చేయటమనేది సాధారణ విషయం కాదు. నేను ఏమి చేయాలి?***

మీ ఆందోళనల గురించి ఎంతోకొంత చెప్పటం మీకు ముఖ్యం. హెర్షె ఆందోళనలను పరిశీలించేటప్పుడు, దాని వైవిధ్యభరితమైన కార్మికశక్తిని గౌరవిస్తుంది, ఆందోళనల గురించి గమనించేటప్పుడు వివిధ సాంస్కృతిక కట్టుబాట్లను పరిగణనలోకి తీసుకుంటుంది మరియు సమాచారాన్ని పంచుకుంటున్న వ్యక్తి యొక్క అస్తిత్వాన్ని, అలాగే, పంచుకోబడుతున్న సమాచారపు అస్తిత్వాన్ని రక్షించడానికి తగిన చర్యలన్నింటినీ తీసుకుంటుంది.

# సహాయం కోసం ఎక్కడికి వెళ్ళాలో తెలుసుకోండి

## మీకు మద్దతును ఇవ్వటానికి వ్యక్తులు సిద్ధంగా ఉన్నారు.

ఒక ప్రశ్న, సమస్య లేదా ఒక ఆందోళన ఉందా? చాలా సందర్భాలలో, మీ మొట్టమొదటి సంప్రదింపు మీ మేనేజర్‌తో అయి ఉండాలి. మీ సమస్యను అర్థం చేసుకునేందుకు, ఇంకా తగిన చర్య తీసుకునేందుకు అతడు లేదా ఆమె అత్యుత్తమ స్థానంలో ఉండే అవకాశం ఉంది. మీ మేనేజర్‌తో మాట్లాడటానికి మీకు అసౌకర్యంగా ఉంటే, లేదా మీరు ఇప్పటికే ఒక ఆందోళనను పంచుకుని ఉంటే, మరియు దానికి ఆయన సరిగ్గా స్పందించలేదని భావిస్తుంటే, హెచ్‌ఆర్‌ను లేదా మేనేజ్మెంట్ యొక్క మరొక సభ్యుడిని లేదా క్రింది వారిలో ఒకరిని సంప్రదించండి:

మీరు సమాఖ్య, రాష్ట్ర లేదా స్థానిక చట్టాల సంభావ్య ఉల్లంఘనల గురించి ప్రభుత్వ ఏజెన్సీలకు సమాచారం అందించడాన్ని లేదా మరోవిధంగా ప్రభుత్వ ఏజన్సీలకు సమాచారం అందించడాన్ని అంటే ప్రభుత్వ ఏజ్జన్సీలలో ఫిర్యాదు దాఖలు చేయడాన్ని, లేదా ప్రభుత్వ ఏజన్సీ దర్యాప్తులలో లేదా కార్యకలాపాలలో పాల్గొనడాన్ని నిషేధించేది ఏదీ ఈ కోడ్ లో లేదు, మరియు ఈ కోడ్ ప్రకారం మీరు అలా సమాచారం అందించినప్పుడు సంస్థకు తెలియజేయవలసిన అవసరంలేదు.

| | |
|---|---|
| **న్యాయ విభాగం**<br><br>Law Department<br>The Hershey Company<br>19 East Chocolate Avenue<br>Hershey, PA 17033<br>USA | **వెల్లడి కమిటీ**<br><br>సమాచారాన్ని అధికారిక సమావేశంలో లేదా వేరొక విధంగా ఒక బృందం ద్వారా గానీ లేదా ఒక సభ్యుని ద్వారా గానీ మా వెల్లడి కమిటీకి అందించవచ్చు. |
| **నైతిక వ్యాపార అభ్యాసాల కమిటీ**<br><br>c/o General Counsel<br>The Hershey Company<br>19 East Chocolate Avenue<br>Hershey, PA 17033<br>USA | **ఆడిట్ కమిటీ లేదా బోర్డు యొక్క స్వతంత్ర డైరెక్టర్లు**<br><br>ఇమెయిల్:<br>auditcommittee@hersheys.com<br>c/o General Counsel<br>The Hershey Company<br>19 East Chocolate Avenue<br>Hershey, PA 17033<br>USA |

## కన్సర్న్ లైన్ కూడా మీకు అందుబాటులో ఉన్న ఒక వనరు.

ఒక స్వతంత్ర రిపోర్టింగ్ సేవ ద్వారా నిర్వహించబడే మా కన్సర్న్ లైన్‌ను మీరు ఏ సమయంలోనైనా ఫోన్ లేదా వెబ్ ద్వారా మా నియమావళి, మా పాలసీలు లేదా మా విధానాల గురించిన ప్రశ్నలతో లేదా చట్ట ఉల్లంఘన యొక్క ఆరోపణలతో మాట్లాడానికి సంప్రదించవచ్చు. మీరు గోప్యంగా రిపోర్టును సమర్పించవచ్చు.

### ఆన్‌లైనులో రిపోర్ట్ చెయ్యండి:

www.HersheysConcern.com

### ఫోన్ ద్వారా రిపోర్ట్ చేయండి:

మేమున్న ప్రాంతాల నుండి, స్థానిక యాక్సెస్ సంఖ్యల కోసం క్లిక్ చెయ్యండి.

కొన్ని నిర్దిష్టమైన దేశాలలో, కన్సర్న్ లైన్ నిర్దిష్ట ప్రవర్తనారీతుల (ఉదాహరణకు, ఆర్థిక, అకౌంటింగ్, ఆడిటింగ్ లేదా లంచం విషయాలు) కు సంబంధించిన రిపోర్టులను మాత్రమే అంగీకరించవచ్చు. చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా స్థానికంగా నిర్వహించవలసిన ఒక విషయం గురించి మీరు కాల్ చేస్తుంటే, కన్సర్న్ లైన్ నిపుణులు మిమ్మల్ని తిరిగి స్థానిక యాజమాన్యం వద్దకు లేదా హెచ్‌ఆర్ వద్దకు వెళ్ళమని నిర్దేశిస్తారు.

మీరు కన్సర్న్ లైన్‌ను–ఫోన్ లేదా వెబ్ ద్వారా సంప్రదించినప్పుడు, మీరు పంచుకున్న సమాచారాన్ని ఒక వెబ్ ఆధారిత పత్రం పత్రబద్ధం చేస్తుంది మరియు ప్రశ్నకు లేదా ఆందోళనకు తగిన నైపుణ్యం కలిగిన వ్యక్తులు సమర్థవంతంగా స్పందించగలరని నిర్ధారించుకోవటానికి దాన్ని సంస్థకు విడుదల చేస్తుంది. నిశ్చింతగా ఉండండి–కంపెనీ ఈ ప్రక్రియను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది మరియు మీ సమర్పణ యొక్క గోప్యతా స్వభావాన్ని కాపాడటానికి గట్టిగా ప్రయత్నిస్తుంది. మీ ప్రశ్నను లేదా ఆందోళనను రిపోర్ట్ చేసాక, మీరు ఒక కేసు నెంబరును అందుకుంటారు, మీరు మళ్ళీ చెక్ చేసుకోవాలని కోరుకున్నా మరియు మీ సమర్పణకు సంబంధించిన స్థితి యొక్క నవీకరణలను అందుకోవడానికి మీకు అది రిఫరెన్స్‌గా ఉంటుంది.

# మేము నీతివంతమైన పనిప్రదేశాన్ని ప్రోత్సహిస్తాము

ఇతరులను గౌరవిస్తాము

సురక్షితమైన హెర్షేను ప్రోత్సహిస్తాము

మానవ హక్కులను సమర్థిస్తాము

## ఇతరులను గౌరవిస్తాము

**మేము నేడు విజయవంతమవడానికి మా విశేషమైన ప్రజలు కారణం.**

మేము ఒక బృందంగా ఉన్నాము, కానీ మేము అనేక ఆలోచనలకు, అనుభవాలకు మరియు నేపథ్యాలకు ప్రాతినిధ్యం వహిస్తాము. మేము పరస్పర సహకారాలకు విలువనిస్తాము మరియు విజయవంతం కావటానికి ప్రతి ఒక్కరూ సమాన అవకాశాన్ని కలిగివుండాలని మేము నమ్ముతాము–మా లక్ష్యాలను మరియు కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడానికి ఇది అత్యవసరం. ఒక సానుకూలమైన వాతావరణాన్ని ప్రేరేపించడం ద్వారా మరియు మా విభిన్నవర్గాల సహచరులు పని ప్రదేశానికి తెచ్చే అనేక బలాలను మరియు ప్రతిభలను గుర్తించటం ద్వారా హెర్షే కార్యాలయంలో మీ భాగస్వామ్యం వైవిధ్యపూరితంగా, సమ్మిళితంగా మరియు గౌరవనీయంగా ఉండటానికి మీ వంతు కృషిచేయండి.

# మన వైవిధ్యాన్ని గౌరవించండి

## మంచి పనులు

- ఇతరులు మిమ్మల్ని ఏ విధంగా ఆదరించాలని అనుకుంటారో ఆ విధంగానే మీరు ఇతరులను ఆదరించండి.
- మా వైవిధ్యాన్నిఆనందించండి. వివిధ దృక్కోణాలను వినండి మరియు స్వీకరించండి.
- ఒక వ్యక్తి యొక్క జాతి, రంగు, లింగం, జాతీయత, వయసు, మతం, పౌరసత్వ హోదా, వైకల్యం, ఆరోగ్య పరిస్థితి, లైంగిక ధోరణి, లింగపరమైన అస్తిత్వం, వయోధిక స్థితి, వైవాహిక స్థితి ఆధారంగా లేదా చట్టపరమైన రక్షణవున్న ఏదైనా ఇతర లక్షణంపై ఆధారపడిన వివక్షను లేదా వేధింపును మీరు చూసినా లేదా అనుమానించినా గట్టిగా మాట్లాడండి.
- వేధింపు, బెదిరింపు మరియు దుర్భాషలాడే ప్రవర్తన–భౌతిక, మౌఖిక లేదా దృశ్యపరమైనదేదైనాగానీ–లేని పని వాతావరణాన్ని ప్రోత్సహించండి. మంచి నమ్మకంతో రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తికి వ్యతిరేకంగా చేసే ప్రతీకారాన్ని హెర్షె సహించదని తెలుసుకున్న భరోసాతో మీ ఆందోళనలను మీరు పంచుకోవచ్చు.
- **మరింత తెలుసుకోండి**:

- వివక్ష మరియు వేధింపుల నిరోధక విధానం
- పనిప్రదేశ విధానం లో అనుచిత ప్రవర్తన

## అయితే ఏమి చేయాలి?

***నా మానేజర్ తరచుగా తన సహనాన్ని కోల్పోతారు మరియు మేము ఒక డెడ్‌లైన్‌ను మిస్ చేసినప్పుడు జట్టులోని అందరి మీద అరుస్తుంటారు. అది వేధింపేనా?***

అది సందర్భాన్నిబట్టి ఉంటుంది, కానీ దానితో సంబంధంలేకుండా, ఆ పరిస్థితి ప్రతికూల పని వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఈ ప్రవర్తన కంపెనీ తెలియజేసేవాటిలో ఒకటి, ఎందుకంటే ఒక గౌరవప్రదమైన పనిప్రదేశానికి కట్టుబడిన మా నిబద్ధతను ఇది ఉల్లంఘించింది. హెచ్‌ఆర్, న్యాయ విభాగం లేదా కన్సర్న్ లైన్‌తో మీ ఆందోళనలను పంచుకోండి.

***మా సరఫరాదారులలో ఒకరు నా సహోద్యోగులలో ఒకరిని గురించి అవమానకరమైన, వయో సంబంధిత వ్యాఖ్యలు చేస్తున్నారు.  నేను ఏదైనా చెప్పాలా?***

అవును. అలా చేయటం వల్ల మీకు సౌకర్యంగా ఉంటే, సరఫరాదారును ఆపమని అడగండి. మీరు కావాలనుకుంటే, మీ ఆందోళనలను మీ మేనేజర్‌తో, న్యాయ విభాగం లేదా కన్సర్న్ లైన్‌తో పంచుకోండి. మా పని ప్రదేశంలోని (లేదా ఒక పని సంబంధిత సందర్భంలోని) ఒక ఉద్యోగి, ఒక వినియోగదారుడు, ఒక సరఫరాదారుడు లేదా వేరెవరి ద్వారానైనా చర్య ప్రారంభింపబడిన–లేదా వారిని ఉద్దేశింపబడిన ఏ రకమైన వేధింపునూ మేము సహించము.

# సురక్షితమైన హెర్షెను ప్రోత్సహిస్తాము

## మేము ప్రతి ఉద్యోగి యొక్క సురక్షతకు మరియు భద్రతకు విలువనిస్తాము.

మేము ఒకరినొకరము చూసుకుంటాము. మా ప్రజలు మా అతి గొప్ప ఆస్తి కాబట్టి మేము మా సురక్షా విధానాలను అనుసరిస్తాము మరియు సురక్షా సంస్కృతిని ప్రోత్సహిస్తాము. ప్రతి ఉద్యోగి వారి పాత్రతో, అధికారస్థాయితో లేదా బాధ్యతతో సంబంధం లేకుండా వ్యక్తుల భద్రత కోసం తక్షణ చర్య తీసుకునే అధికారాన్ని కలిగియున్నారు. ఇతరులను ప్రమాదానికి గురిచేసే పరిస్థితిని మీరు చూసినట్లయితే, చర్య తీసుకోండి, మరియు మీరు మరియు మీ సహోద్యోగులు ఎప్పుడూ మరియు ఎక్కడా గాయపడకుండా పని చేయండి.

హింసాత్మక చర్యలు లేదా బెదిరింపుల విషయంలో ఏ మాత్రం ఉపేక్షించని విధానాన్ని పాటించండి. మీ చుట్టూ జరుగుతున్న దాని పట్ల జాగరూకులై ఉండండి, ఉత్తమ భద్రతా విధానాలను పాటించండి మరియు సంభవించగల హింసాపరమైన ముప్పులను గురించి మాట్లాడండి. మేము మా కంపెనీ సంపత్తులన్నింటిపై స్థానిక చట్టాలకు అనుగుణంగా ఆయుధాలను నిషేధించాము-ఎవరైనా మా సంపత్తిపై ఒక ఆయుధాన్ని కలిగి ఉన్నారేమోనని మీకు ఆందోళనలు ఉంటే, తక్షణమే మీ మేనేజరుకు, మా కార్పొరేట్ సెక్యూరిటీ సభ్యునికి లేదా కన్సర్న్ లైన్‌కు రిపోర్ట్ చెయ్యండి.

మద్యం లేదా అక్రమ మాదకద్రవ్యాలను కలిగియుండటం, ఉపయోగించటం లేదా పంపిణీ చేయటాన్ని మా విధానాలతో నిషేధించాం, ఎందుకంటే మత్తుపదార్థ దుర్వినియోగం మీ విచక్షణకు, మీ పనితీరుకు మరియు మీతో పని చేసే వారి భద్రతకు హానిచేయగలదు. కంపెనీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సమయంలో మద్య పానీయాలు తాగేందుకు అనుమతించిన సంఘటనలు ఉండవచ్చు, కానీ మీరు అన్ని చట్టాలు మరియు సంస్థ పాలసీలు మరియు సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని నిర్ధారించుకోండి, మరియు ఎల్లప్పుడూ సంయమనాన్ని మరియు మంచి విచక్షణను అభ్యాసం చేయండి.



### మంచి పనులు



- మీ స్వంత భద్రతకు మరియు ఇతరుల భద్రతకు భరోసాను ఇవ్వటంలో చురుకైన పాత్ర పోషిస్తాయి.
- శిక్షణ అవసరం? దానికి కట్టుబడి ఉండండి. రక్షణ కవచం? దాన్ని ధరించండి. సురక్షితం కాని పరిస్థితి? దాన్ని వెంటనే -రిపోర్ట్ చెయ్యండి.
- **మరింత తెలుసుకోండి**:
  - మత్తుపదార్థ-రహిత పనిప్రదేశ విధానం

### అయితే ఏమి చేయాలి?

***నా సహోద్యోగికి ఒక త్రాగుడు సమస్య ఉందని అనుమానిస్తున్నాను, మరియు నేను ఆమె గురించి ఆందోళనపడుతున్నాను. నేను ఏమి చేయాలి?***

అది ఆమె యొక్క లేదా మీ యొక్క భద్రతకు సంబంధించినదయితే ఎప్పుడూ రాజీ పడకండి. ఆ సమస్యను పరిష్కరించేందుకు హెర్షేకు అవకాశమివ్వడానికై మీ మేనేజర్తో లేదా హెచ్‌ఆర్‌తో మీ ఆందోళనలను పంచుకోండి మరియు ఆమెను మా ఉద్యోగి సహాయక కార్యక్రమంతో అనుసంధానించండి

# మానవ హక్కులను సమర్థిస్తాము

**మేము వ్యాపారాన్ని నిర్వహించే ప్రతి చోట న్యాయమైన ఉద్యోగ నియామకపు అభ్యాసాలను అంకితభావంతో నిర్వహిస్తాము.**

ఒక సంస్థగా, మేము ప్రతి వ్యక్తి హక్కులను గౌరవిస్తాము మరియు మేము వ్యాపారాన్ని నిర్వహించే మార్కెట్లలోని ఉపాధి చట్టాలకు కట్టుబడి ఉంటాము. యునైటెడ్ నేషన్స్ యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ద్వారా స్థాపించబడిన మూలసూత్రాలకు మేము మద్దతును తెలుపుతాము మరియు పిల్లల శ్రమదోపిడి (బాల కార్మికులతో సహా), శారీరక శిక్ష, నిర్బంధ లేదా జైలు కార్మికులు, లేదా మానవ రవాణాలో పాలుపంచుకునే ఏవ్యక్తితో లేదా సంస్థతోనూ మాకు తెలిసి వ్యాపారాన్ని నిర్వహించము.

మా సరఫరాదారులు మా నిబద్ధతను అదేవిధమైన ఉన్నత ప్రమాణాల స్థాయిలో పంచుకోవాలని మేము ఆశిస్తున్నాము. మా సరఫరా క్రమము నుండి అక్రమ కార్మికులను తొలగించే మా నిబద్ధతలో భాగంగా, కార్మిక హక్కుల ఉల్లంఘనలకు దోహదపడే అంతర్లీన పరిస్థితులను మార్చేందుకై ఉద్దేశింపబడిన కార్యక్రమాలను రూపొందించడం మరియు వేగవంతం చేయటాన్ని కొనసాగిస్తాము. మేము తీసుకుంటున్న చర్యల గురించి మరింత తెలుసుకోవడానికి, మా కార్పొరేట్ సామాజిక బాధ్యత రిపోర్టు ను చూడండి. మా నిబద్ధతను మా సరఫరాదారు ప్రవర్తనా నియమావళి మరింత పటిష్ఠం చేస్తుంది.

మీరు ఏమి చేయగలరు? మీరు పని చేసే చోట ఉండే ఉపాధి చట్టాలను పాటించండి, వేధింపుల పట్ల అప్రమత్తం కండి మరియు కార్మిక చట్ట లేదా మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగే అవకాశాన్ని మీరు చూసినా లేదా అనుమానించినా గట్టిగా మట్లాడండి.

## మంచి పనులు



- ఇతరుల పట్ల గౌరవంగా మరియు హుందాగా వ్యవహరించండి.
- మానవ హక్కులను దుర్వినియోగం చేయకండి లేదా అలా చేస్తున్నవారితో వ్యాపారాన్ని చేయకండి.
- **మరింత తెలుసుకోండి:**

- మానవ హక్కుల విధానం

## ఒక పంచుకోబడే నిబద్ధత

మా వ్యాపారం దీర్ఘకాలిక, పరస్పర ఆధారిత సరఫరా క్రమంపై నిర్మించబడింది, మరియు మేము ప్రతి లింక్ స్థిరంగా మరియు దృఢంగా ఉండాలనుకుంటున్నాము. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఒడంబడికలు 138 మరియు 182 ద్వారా నిర్వచించబడిన అత్యంత బాధాకరమైన బాల కార్మిక విధానాలను మేము అస్సలు సహించము మరియు ఎక్కడైతే ఈ రకమైన విధానాలు ఉనికిలో ఉన్నాయో వాటిని తొలగించడమే లక్ష్యంగా పరిశ్రమ చేసే ప్రయత్నాలకు మద్దతును ఇచ్చే మరియు వాటిలో పాల్గొనే సరఫరాదారులను మేము కోరుకుంటున్నాము. మేము ప్రతి వ్యక్తి యొక్క హక్కులను గౌరవిస్తాము మరియు హెర్షె మరియు హెర్షె సరఫరాదారుల ద్వారా ఉపాధి పొందిన ఎవరైనా గౌరవం మరియు హుందాగా ఆదరించబడాలని, వర్తించే చట్టాన్ని అనుసరించి న్యాయమైన వేతనాలు వారికి చెల్లింపబడాలని మరియు సురక్షితమైన పని పరిస్థితులకు హామీ ఇవ్వబడాలని విశ్వసిస్తాము.



# ఇతరుల పట్ల మా బాధ్యతను మేము అర్థం చేసుకుంటాము

ఉత్పత్తి నాణ్యతను మరియు భద్రతను కాపాడుతాము

వ్యక్తిగతమైన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాము

మా భాగస్వాములను గౌరవిస్తాము

## ఉత్పత్తి నాణ్యతను మరియు భద్రతను కాపాడుతాము

### మా ఉత్పత్తుల విషయానికి వస్తే, మేము ఎప్పుడూ రాజీపడము.

వినియోగదారులు రేపర్ మీద "హెర్షె"ను చూసినప్పుడు, వారు సురక్షితమైన, అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తిని పొందుతున్నారని వారికి తెలుసు. మేము వారి నమ్మకాన్ని కాపాడాలని అనుకుంటున్నాము. ఉత్పత్తి నాణ్యత మరియు భద్రత గురించి అధిక జాగ్రత్తను మేము తీసుకుంటాము మరియు మా ఉత్పత్తులు మా స్వీయ అంతర్గత ప్రమాణాలను, అలాగే చట్టాలను, నిబంధనలను మరియు మా పరిశ్రమ ద్వారా నిర్ణయించబడిన ప్రమాణాలను చేరుకున్నాయని మరియు వాటిని అధిగమించాయని నిర్ధారించుకుంటాము.

ఆహార సురక్షతకు అలర్జీ కారకాలు ప్రమాదాన్ని కలిస్తాయి, మరియు వాటి నుండి వినియోగదారులను రక్షించడానికి మావద్ద కచ్చితమైన విధానాలు ఉన్నాయి. ఉత్పత్తి సురక్షత మనందరి మీద ఆధారపడి ఉంటుంది, మరియు మీరు ప్రధాన అలెర్జీ కారకాలతో ఏ విధంగాను కలుషితంకాకుండా ఆపే ఒక కీలకమైన వ్యక్తిగా ఉన్నారు. సురక్షితమైన పదార్థనిల్వ, ఉత్పత్తిని లేబుల్ చెయ్యటం మరియు సరిగ్గా శుభ్రపరచడం మరియు అలెర్జీ కారకాలతో సంపర్కం ఉండే అవకాశమున్న ఏ పరికరాలనైనా శుభ్రపరచే విధానాలను నిర్ధారించుకోవటానికి, మా అలెర్జీ కారకాన్ని నిరోధించే ప్రణాళికను పాటించండి.

మా ప్రొడక్ట్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్ (పిఇపి) ఉత్పత్తి నాణ్యతను మరియు భద్రతను దగ్గరగా పర్యవేక్షించడానికి, ఏదైనా ఉత్పత్తి నాణ్యత లేదా భద్రతా ప్రమాదాలను గుర్తించటంలో చట్టాన్ని పాటిస్తున్నామనే భరోసాను ఇవ్వటానికి, మరియు మా విస్తరించిన సరఫరా క్రమాన్ని అంచనా వేయడానికి మాకు సహాయం చేస్తుంది. మా వినియోగదారుల పట్ల మాకున్న నిబద్ధతను గౌరవిస్తాము, మరియు సరఫరాదారులను జవాబుదారీగా కూడా ఉంచుతాము.

## మంచి పనులు

- ఉత్పత్తి నాణ్యత మరియు భద్రతపై గట్టిగా పట్టుబట్టండి. మా కఠినమైన నాణ్యతా-నియంత్రణ ప్రక్రియలను పాటించండి.
- మీరు ఒక వినియోగదారుని ఫిర్యాదును లేదా ఒక నాణ్యత, భద్రత లేదా విశ్వసనీయతకు చెందిన సమస్యను తెలుసుకుంటే, మీ మేనేజర్ లేదా సంస్థ ఇతర విభాగాలకు వెంటనే రిపోర్ట్ చెయ్యండి.
- **మరింత తెలుసుకోండి**:

- అలెర్జీ కారకం యొక్క విధానం
- క్యుఆర్‌సి కోసం ఇంట్రానెట్ సైట్

## అయితే ఏమి చేయాలి?

***మేము ఒక ఉత్పత్తి మీద చేసే పరీక్షలు ఉత్పత్తి చేసే యంత్రాలలో తరువాత పునరావృతమవుతాయి. మొదటి పరీక్షను ఎందుకు తప్పించలేము—అది డెలివరీని వేగవంతం చేయటంలో మనకు సహాయపడదా?***

ఒక అవసరమైన పరీక్షను తప్పించటం ఎప్పుడూ సరికాదు. మీరు సామర్థ్యం మెరుగుపరచుకునే ఆలోచనలను కలిగి ఉంటే, వాటిని పంచుకోవటం గొప్ప విషయం. కానీ, మేము ఒక సురక్షితమైన, అత్యున్నత నాణ్యత కలిగిన ఉత్పత్తిని ప్రతిసారీ పంపిణీ చేస్తున్నామని నిర్ధారించేందుకై ప్రక్రియ మదింపు చేయబడి సవరించబడితే తప్ప, అవసరమైనవిధంగా ప్రతి దశను పూర్తి చేయటం కష్టతరమవుతుంది.



## వ్యక్తిగతమైన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాము

**ప్రజలు వారి వ్యక్తిగత సమాచారాన్ని కాపాడతామని మమ్మల్ని విశ్వసిస్తారు.**

మేము మా వినియోగదారుల, మా ఖాతాదార్ల, మా సహోద్యోగుల మరియు మాతో వ్యాపారం చేసే ఇతరుల గోప్యతను గౌరవిస్తాము, మరియు మేము వారి వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా నిర్వహిస్తాము. “వ్యక్తిగత సమాచారం” అంటే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒక వ్యక్తిని గుర్తించేందుకు ఉపయోగించబడే ఏ సమాచారం అయినా, అంటే పేరు, ఉద్యోగ గుర్తింపు, ఇమెయిల్ అడ్రస్ లేదా ఫోన్ నంబర్ లాంటిది. వ్యక్తిగత సమాచారాన్ని బాధ్యతాయుతంగా ఎలా సేకరించాలి, నిల్వ చేయాలి, ఉపయోగించాలి, పంచుకోవాలి, బదిలీ చేయాలి మరియు నాశనం చేయాలో సూచించే డేటా గోప్యతా చట్టాలు ఉన్నాయి, మరియు మేము వ్యాపారం నిర్వహించే ప్రతిచోటా ఆ చట్టాలకు లోబడి ఉండేందుకు గట్టిగా ప్రయత్నిస్తాం.

మా విధానాలను అనుసరించండి మరియు మీకు జాగ్రత్తగా అప్పగించిన ఏ వ్యక్తిగత సమాచారాన్నైనా కాపాడండి. ఉపయోగించటానికి ఉద్దేశించిన విధంగా మాత్రమే దీన్ని ఉపయోగించండి మరియు చూడటానికి అధికారం లేని సంస్థ లోపలి లేదా బయటి వ్యక్తులతో దీన్ని పంచుకోవద్దు.

మంచి సైబర్ భద్రతను కూడా అభ్యసించండి. దాడులు, దెబ్బతినడం లేదా అనధికార వాడకం నుండి మా నెట్‌వర్క్‌లను, కంప్యూటర్లను, ప్రోగ్రాములను మరియు డేటాను కాపాడటానికి మేము మా స్థానంలో అవలంబిస్తున్న ప్రక్రియలను మరియు పద్ధతులను మీరు అనుసరిస్తున్నారని నిర్ధారించుకోండి.

### మంచి పనులు



- "వ్యక్తిగత సమాచారం" అని పరిగణించబడే సమాచార రకాలను తెలుసుకోండి.
- మీరు పని చేసే దేశం లేదా దేశాలలోని గోప్యతా చట్టాలను మరియు నిబంధనలను అనుసరించండి.
- వ్యక్తిగత మరియు సిబ్బంది సమాచారం అనధికారంగా బహిర్గతంకాకుండా కాపాడండి. ఏ ఉల్లంఘనల గురించి అయినా వెంటనే న్యాయ విభాగానికి రిపోర్ట్ చెయ్యండి.
- **మరింత తెలుసుకోండి**:
- సంస్థ రహస్య సమాచార విధానం
- ఆమోదయోగ్యమైన వినియోగ విధానం

### అయితే ఏమి చేయాలి?

***మా క్రొత్త విక్రేతలలో ఒకరు ఒక కూపన్‌ను మరియు వారి ఉచిత ఉత్పత్తి నమూనాను నా బృందంలో అందరికి పంపడం ద్వారా "హలో" చెప్పాలని కోరుకుంటున్నారు. నా సహోద్యోగుల పేర్లు మరియు చిరునామాల జాబితాను నన్ను విక్రేత అడిగారు. వాటిని వారికి అందించడం సరియైనదేనా?***

ఏదైనా చేసే ముందు, న్యాయ విభాగాన్ని సంప్రదించండి. అభ్యర్థన వెనుక ఉన్న ఉద్దేశ్యం మంచిదే అయినా, మీ సహోద్యోగులకు ఆ నమూనాలను స్వీకరించడం ఇష్టమే అయినా, ఈ సమాచారాన్ని అందించడం వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలనుకునే మా నిబద్ధతను అతిక్రమించటం అవుతుంది.



## మా భాగస్వాములను గౌరవిస్తాము

### మేము మా వ్యాపార సంబంధాలకు మరియు మంచితనం, బాధ్యత గల భాగస్వామిగా పని చేయడానికి విలువనిస్తాము.

మేము ప్రపంచమంతా గల సరఫరాదారులతో పనిచేస్తాము. బాధ్యతగా ముడిసరుకును అందించటం అనేది మేము ఎవరము మరియు మేము ఏమి చేస్తున్నాము అనేదానికి కీలకంగా ఉంది, కాబట్టి పరస్పర గౌరవం, నమ్మకంగా ఆధారంగా మేము ఏర్పాటు చేసిన సంబంధాలను నిర్ధారించడంకోసం పని చేయండి. సరైన భాగస్వాములను ఎంచుకోండి మరియు నాణ్యత, సేవ, ధర, లభ్యత మరియు విశ్వసనీయత వంటి అంశాల మీద ఆధారపడి నిష్పాక్షిక నిర్ణయాలను తీసుకోండి. చట్టానికి లోబడి మరియు మా నియమావళికి, మా విధానాలకు, మా విలువలకు అనుగుణంగా ఉండే విధంగా హెర్షే ఉన్నత ప్రమాణాలలో మా సరఫరాదారులను నిలిపేందుకు మరియు వారు నైతికంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని నిర్ధారించుకునేందుకు మీ వంతు కృషిని చేయండి. మా సరఫరాదారు ప్రవర్తనా నియమావళి మేము ఆశించేదాన్ని వివరంగా తెలియచేస్తుంది.

మేము ప్రపంచవ్యాప్తంగావున్న సమాఖ్య, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలతో కూడా పని చేస్తాము. ప్రభుత్వ ఒప్పందాలలో గల ఆవశ్యకతలు తరచుగా మా ఒప్పందాల కంటే మరింత కఠినంగా ఉంటాయి. మా ఒప్పందాలన్నింటిలో లాగే - మా ప్రభుత్వ ఒప్పందాలలోని–నియమాలను మేము అనుసరిస్తాము మరియు ఎప్పుడూ అనైతిక అడ్డదారులను త్రొక్కము. మీరు ప్రభుత్వానికి అమ్మకాలలో నిమగ్నమై ఉన్నా, ప్రభుత్వానికి పని చేస్తూ ఉన్నా లేదా ప్రభుత్వ ఒప్పందాన్ని నిర్వహించే బాధ్యత మీకు వున్నా, ఎల్లప్పుడూ వ్యాపారాన్ని నిజాయితీగా, న్యాయంగా, పారదర్శకంగా చేయండి.

ప్రభుత్వ తనిఖీలకు, దర్యాప్తులకు లేదా సమాచారం కోసం అభ్యర్థనలకు కట్టుబడి ఉండండి మరియు సహకరించండి. ఒక ప్రభుత్వ అధికారి మిమ్మల్ని సంప్రదిస్తే, మర్యాదగా ఆ వ్యక్తిని న్యాయ శాఖకు పంపించండి. మీరు ఒక ప్రభుత్వ అభ్యర్థనకు సమాధానమివ్వటంలో సహాయం చేసే బాధ్యత మీకు ఉంటే, నిజం చెప్పండి. ఎప్పుడూ, ఎవరినీ తప్పుదోవ పట్టించవద్దు, వారి పనిని అడ్డుకోవద్దు లేదా పత్రాలను దాచిపెట్టవద్దు, నాశనం చేయవద్దు లేదా మార్చవద్దు.

**అయితే ఏమి చేయాలి?**

***ఒక ఎఫ్‌డిఏ సభ్యుడు మేము వ్యాపారం నిర్వహించటానికి అవసరం అయ్యే కొన్ని ప్రత్యేక లైసెన్సులను అందించడంలో భాగంగా ఒక ప్లాంట్ తనిఖీ చేయటం కొరకు ఒక ప్రణాళికను చూపిస్తారు. నేను ఏమి చేయాలి?***

తనిఖీ గురించి వివరాలను సేకరించండి. ఆ తరువాత, అభ్యర్థనకు సంస్థ సకాలంలో స్పందిస్తుందని నిర్ధారించడానికి మీరు చేయగలిగినదాన్ని చేస్తానని ఎఫ్‌డిఏ సభ్యునికి వివరించండి, మరియు న్యాయ విభాగాన్ని సంప్రదించండి.

## మంచి పనులు



- మీరు సరఫరాదారు సంబంధానికి బాధ్యత వహిస్తే:
  - మా సేకరణ, ముడిసరుకును అందించడం మరియు సహేతుకమైన శ్రద్ధా (వివాదస్పద మినరల్సును వెల్లడించడంతో సహా) ప్రక్రియలు మరియు విధానాలను అనుసరించండి.
  - సరఫరాదారులు మా యొక్క సరఫరాదారు ప్రవర్తనా నియమావళిని గురించి తెలుసుకున్నారని మరియు దానికి కట్టుబడే ఉండే ఉద్దేశాన్ని కలిగియున్నారని నిర్ధారించుకోండి.
  - సరఫరాదారులు తమ లక్ష్యాలను మరియు మేము మా లక్ష్యాలను చేరుకుంటున్నామని నిర్ధారించుకోవటానికి ఒప్పందపు అంగీకారాలను నిరంతరం జాగ్రత్తగా పర్యవేక్షించండి.
  - మా ఉన్నత ప్రమాణాలను చేరుకోని ఏ ప్రవర్తన గురించి అయినా గట్టిగా మాట్లాడండి.
- మీరు ఒక ప్రభుత్వ ఒప్పందానికి బాధ్యులుగా వుంటే:
  - ఈ పనికి సంబంధించిన ప్రత్యేకమైన చట్టపరమైన అవసరాలు మరియు ఆంక్షలను గురించి తెలుసుకోండి మరియు పాటించండి.
  - మా ఒప్పందాలకు సంబంధించిన ఏదైనా వర్గీకృత సమాచారాన్ని లేదా ప్రభుత్వం అమర్చిన ఆస్తిని కాపాడండి.
  - మా ప్రభుత్వ ఒప్పందాలను ప్రమాదంలో పడవేయగల ఏ కార్యక్రమము గురించి అయినా గట్టిగా మాట్లాడండి.
- ఎప్పుడూ–సేకరణలో చిత్తశుద్ధిని ప్రోత్సహించండి:
  - ఒక ఒప్పందాన్ని కుదుర్చుకునే ముందు రహస్య లేక మూలం ఎంపిక సమాచారాన్ని కోరండి.
  - ఇతర కాంట్రాక్టర్ల 'ప్రభుత్వేతర బిడ్‌ను లేదా ప్రతిపాదన సమాచారాన్ని ఉపయోగించండి.
  - ప్రభుత్వ సేకరణ అధికారులతో ఉపాధి లేదా వ్యాపార అవకాశాలను గురించి చర్చించండి.
- మీరు హెర్షే తరఫున సమర్పించే ప్రాతినిధ్యాలు, రిపోర్టులు మరియు ఇతర సమాచారం కచ్చితంగా మరియు నిజాయితీగా ఉన్నాయని నిర్ధారించుకోండి.

- **మరింత తెలుసుకోండి**:
- సరఫరాదారు ప్రవర్తనా నియమావళి
- మూడవ పార్టీకి అనువర్తించే సహేతుకమైన శ్రద్ధా విధానము మరియు ప్రక్రియలు

# మేము సరియైన దానినే చేస్తాము


లంచం ఎప్పుడూ ఇవ్వొద్దు

బహుమతులు మరియు వినోదం గురించిన నియమాలను తెలుసుకోండి

న్యాయంగా పోటీపడండి

బహిర్గతం కాని సమాచారం ద్వారా వ్యాపారాన్ని జరపవద్దు

కచ్చితమైన రికార్డులను నిర్వహించండి

దిగుమతి, ఎగుమతి మరియు వర్తక అనువర్తిత నిబంధనలను పాటించండి


## లంచం ఎప్పుడూ ఇవ్వొద్దు

**మేము మా ఉత్పత్తుల నాణ్యత ఆధారంగా వ్యాపారం కోసం పోటీపడతాము.**

మా మొట్టమొదటి అమ్మకం కోసం ఒక సూత్రాన్ని తయారుచేసాము మరియు మేము ఈ రోజు వ్యాపారాన్ని అదే విధంగా కొనసాగిస్తున్నాము. నిజాయితీగా మరియు సమగ్రతతో పని చేస్తాము. లంచాలను ఇవ్వము, లంచాలను అంగీకరించము లేదా మీకు ఇతరులు లంచం ఇవ్వటాన్ని అనుమతించము. ఇంకా మా తరఫున వ్యాపారాన్ని నిర్వహించే ఇతరులు లంచాన్ని తీసుకోవటాన్ని అరికట్టటానికి మీరు చేయగల ప్రతి ఒక్కదాన్ని చెయ్యండి - ఒక సంస్థగా మీ చర్యలకు మేము బాధ్యత వహించటమే కాక మాకు ప్రాతినిధ్యం వహించే ఏ మూడవ పార్టీ చర్యలకైనా కూడా మేము బాధ్యత వహిస్తాము.

గుర్తుంచుకోండి, లంచం అనేది డబ్బు రూపంలోనేగాక వేరే రూపంలో ఉండవచ్చు. ఒక నిర్ణయానికి బదులుగా ఇచ్చే బహుమతి, సహాయం, రుణం లేదా ఉద్యోగం కూడా లంచంగా పరిగణించబడవచ్చు. విలువైనది ఏదైనా దాన్ని అందించే ముందు, మన పాలసీలను పరీక్షించండి మరియు బాగున్న దాని గురించి (మరియు బాగోని దాని గురించి) ప్రశ్నలు అడగండి.

కొన్ని దేశాల్లో చట్టాలు ప్రభుత్వ అధికారులకు లంచాన్ని ఇస్తే అతి ఎక్కువ జరిమానాలు విధిస్తున్నాయి, కానీ మనకు, అది చిన్న విషయం: లంచం-ఎవరికైనా, ఏ సంస్థకైనా, ఏ స్థాయిలోనైనా–ఇవ్వటం ఎప్పుడూ తప్పే.

## మంచి పనులు

- మీరు ఒకదాన్ని చూసినప్పుడు అది లంచమని తెలుసుకోండి.
- చట్టాలను మరియు మీరు పని చేసే దేశాలలో ఆపేక్షితాలను అనుసరించండి. మీకు ఏ రూపమైనా కనీసం అనుచితంగా అనిపించినా కూడా దాన్ని వదిలివేయండి.
- స్పష్టమైన అంచనాలను తయారుచేసుకోండి మరియు మా తరపున వ్యాపారం చేసే మూడవ పార్టీల పనిని నిరంతరం పర్యవేక్షించండి.
- చెల్లింపులను మరియు ఖర్చులను నమోదు చేయటంలో కచ్చితంగా ఉండండి మరియు సంపూర్ణంగా చేయండి.
- "ప్రోత్సాహకంగా ఇచ్చే లేదా లంచంగా ఇచ్చే చెల్లింపు" లాంటిది దేన్నయినా చెల్లించకండి (ఒక ప్రభుత్వ ఉద్యోగి ద్వారా రోజువారీ సేవలను పొందటానికి).
- మీరు లంచాన్ని చూసినా లేదా అనుమానించినా గట్టిగా మాట్లాడండి.

- **మరింత తెలుసుకోండి**:
- అవినీతి వ్యతిరేక వర్తింపు విధానం

## అయితే ఏమి చేయాలి?

***ఒక ప్రభుత్వ ఉద్యోగి తన కుమార్తెకు మా కంపెనీ లో ఇంటర్న్‌షిప్ పొందడానికి నేను సహాయపడగలనేమోనని నన్ను అడిగారు. ఆయన నా కృషికి విలువ చెల్లించగలనని అన్నారు.***

దీన్ని చెయ్యకండి. "కృషికి విలువ చెల్లించడం" దేన్ని సూచిస్తుందంటే, ఉపకారానికి బదులుగా ఏదో అక్రమమైన పని చేయాలని ఆ ప్రభుత్వ అధికారి ప్రణాళిక వేస్తూ ఉండవచ్చు. ఇంటర్న్‌షిప్ గురించిన సమాచారాన్ని ప్రభుత్వ ఉద్యోగికి మీరు అందించవచ్చు మరియు ఇతర అభ్యర్థులు అందరూ దరఖాస్తు చేసే విధంగానే అతని కుమార్తెను మీరు అనుమతించవచ్చు. అంతకంటే ఎక్కువగా ఏదైనా చేయటాన్ని లంచంగా పరిగణించవచ్చు.

## ఒక పంచుకోబడే నిబద్ధత

లంచం మా కీర్తిప్రతిష్ఠలకు హాని కలిగించవచ్చునని మేము అనుకుంటాము, కానీ అది అంతకంటే పెద్దది. ప్రపంచ మార్కెట్‌లో మరియు మేము జీవించే, పని చేసే ప్రాంతంలో జరిగే లంచం మరియు అవినీతి చర్యలు అన్యాయమైన పోటీకి మరియు సురక్షితంకాని ఉత్పత్తులకు కారణమవుతాయని మాకు తెలుసు. మేము, లంచాన్ని ఎంతమాత్రమూ ఉపేక్షించము. ఇది అనుసరించవలసిన చట్టబద్ధమైన విషయం మాత్రమే కాదు, మేము పాటించవలసిన సామాజిక బాధ్యత కూడా.



# బహుమతులు మరియు వినోదం గురించిన నియమాలను తెలుసుకోండి

## మేము అనుచితమైనవి ఏమి ఇవ్వము లేదా తీసుకోము.

అప్పుడప్పుడు తీసుకునే బహుమతి లేదా వినోదాన్నిపొందే అవకాశం అనేది వ్యాపారం చేయటంలో ఒక సాధారణ విషయంగా చూడబడుతుంది. కాని అప్పుడప్పుడు మంచి ఉద్దేశంతో ఇవ్వబడిన బహుమతి లేదా ఆఫర్ అయినా హద్దుమీరవచ్చు. మరియు మిమ్మల్ని కృతజ్ఞతాబద్ధుని చేసే లేదా మీ ఉద్యోగపరమైన విచక్షణను రాజీపడేలాచేసే ఏ బహుమతి అయినా ఎప్పుడూ అనుచితమైనదే.

అందుకే ఒక పరిస్థితిలో ఒక ఆఫరు సరైనదో కాదో అని గుర్తించడానికి–మనకి మార్గదర్శకాలు ఉన్నాయి. మీరు నియమాలని పాటిస్తున్నారని, మరియు ఏవైనా ప్రత్యేక నిబంధనలంటే వాటిని గురించి జాగ్రత్తగా ఉన్నారని నిర్ధారించుకోండి. ఉదాహరణకు, ఒక ప్రభుత్వ అధికారికి ఏదైనా విలువైనది ఇవ్వడం సమస్యతో కూడుకున్నదవుతుంది. చేయాల్సిన సరైన పని ఏదో స్పష్టంగా లేనప్పుడు, న్యాయ విభాగం యొక్క సహాయం తీసుకోండి.

## మంచి పనులు



- ఎల్లప్పుడూ మంచి విచక్షణను ఉపయోగించండి.
- ఒక నిర్ణయాన్ని ప్రభావితం చేసేదయితే లేదా ఏదో తిరకాసున్నట్లుగా కనిపిస్తే, అది సంస్థకు ఆమోదయోగ్యమైన విలువ పరిమితులలోపు ఉన్నా కూడా ఆ ఆఫర్‌ను తిరస్కరించండి. ఈ పరిస్థితిని న్యాయ విభాగానికి రిపోర్ట్ చెయ్యండి.
- ఇచ్చిన లేదా తీసుకున్న బహుమతులు లేదా వినోదం ఇలా ఉండాలి:
  - కనీస స్థాయిలో దాని విలువ ఉండాలి.
  - తరచుగా కాకూడదు.
  - సహేతుకమైన వ్యాపార ప్రయోజనాన్ని సంతృప్తిపరచాలి.
  - పరిశ్రమ మరియు భౌగోళిక ప్రాంతాన్నిబట్టి ఆమోదయోగ్యమైన వ్యాపార అభ్యాసాలకు అనుగుణంగా ఉండాలి.
  - చట్టం ద్వారా మరియు ఇచ్చేవారి, తీసుకునేవారి ఉభయుల విధానాల ద్వారా అనుమతించబడి ఉండాలి.
  - హెర్షెను - హీన స్థాయిలో ప్రతిబింబించకూడదు - లేదా ఇబ్బందికరంగా ఉండకూడదు.
  - అది ఎప్పుడూ నగదు లేదా బహుమతి కార్డు, చెక్, రుణం లేదా స్టాక్ అవకూడదు.
  - మా పుస్తకాలలో మరియు రికార్డులలో కచ్చితంగా రికార్డు చేయబడి ఉండాలి.
- న్యాయ విభాగం నుండి ముందుగా అనుమతిని అందుకోకుండా ప్రభుత్వ అధికారికి విలువైనదేదీ ఇవ్వకండి.
- ఒక బహుమతి, భోజనం లేదా వినోదం కోసం ఎవరినీ ఎప్పుడూ అడగకండి, మరియు ఎవరైనా మిమ్మల్ని అడిగితే, అంగీకరించవద్దు.



## అయితే ఏమి చేయాలి?

***నేను అంగీకరించలేని బహుమతి ఒక వినియోగదారుని నుండి అందుకున్నాను. నేను ఏమి చేయాలి?***

వినియోగదారునికి ఆ బహుమతిని తిరిగి ఇచ్చేసి, మన విధానాన్ని వినియోగదారునికి మర్యాదగా వివరించి చెప్పండి. ఒకవేళ ఆ బహుమతి పువ్వులు లేదా ఆహారపు బుట్ట వంటి సున్నితమైనవి అయితే, దాన్ని తిరిగి ఇవ్వటం నిజంగా ఒక ఎంపిక అవదు, అందరు ఆస్వాదించే విధంగా వాటిని బ్రేక్ రూములో ఉంచండి.

***తాను హాజరు కాలేని ఒక సంగీత కార్యక్రమానికి మా విక్రేతలలో ఒకరు టికెట్లను ఇస్తానన్నారు—నేను వాటిని తీసుకోవచ్చా?***

వద్దు. టికెట్ల విలువ మన పాలసీ పరిమితులలోపే ఉన్నా కూడా, అతను మీతో పాటుగా హాజరు కావటం లేదు కాబట్టి, విక్రేతతో లేదా అతని సంస్థతో మీ అనుబంధాన్ని పెంచుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమము ఇవ్వదు.

## న్యాయంగా పోటీపడండి

**మేము న్యాయంగా మరియు నిజాయితీగా మా పోటీని తలదన్నుతాము.**

మిల్టన్ హెర్షే మార్కెట్‌లోకి మంచి ఉత్పత్తులను తీసుకురావటాన్ని మరియు స్వేచ్ఛాపూరితమైన, న్యాయమైన, బహిరంగ పోటీని అనుమతిస్తే వచ్చే విజయాన్ని లేదా వైఫల్యాన్ని విశ్వసిస్తుంది. అతను తన బలమైన విలువల విషయంలో ఎప్పుడూ రాజీపడడు మరియు మేము అదే తాత్వికతకు నేటికీ కట్టుబడి ఉన్నాము మరియు ఒక పోటీ ప్రపంచ మార్కెట్‌ను ప్రోత్సహించేందుకు మరియు కాపాడేందుకు రూపొందించబడిన చట్టాలకు కట్టుబడి ఉన్నాము. మేము మా సొంత ప్రతిభ ఆధారంగా విజయం సాధించాం మరియు స్వేచ్ఛా వాణిజ్యాన్ని నిరోధించే ఏ ప్రవర్తననైనా మేము నివారిస్తాము.

సంస్థలో మీ పాత్ర లేదా బాధ్యత ఆధారంగా పోటీ సమాచారాన్ని బాగా తెలుసుకోవటం సాధారణమైన విషయమే కావచ్చు, కానీ మీరు నైతికంగా మరియు చట్టబద్ధంగా ఆ సమాచారంతో వ్యవహరిస్తున్నారని నిర్ధారించుకోండి. న్యాయంగా పోటీపడండి, కానీ తీవ్రంగా పోటీపడండి, మా పోటీదారులపై అన్యాయమైన ఆధిక్యాన్ని పొందటం కోసం మోసాన్ని లేదా వక్రీకరణను ఎప్పుడూ ఉపయోగించకండి లేదా రహస్య సమాచారాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయకండి. మీరు వినియోగదారులతో మాట్లాడేటప్పుడు, నాణ్యత, లక్షణాలు మరియు మా ఉత్పత్తుల లభ్యత గురించి నిజాయితీతో నిండిన సమాచారాన్ని మాత్రమే అందించండి మరియు మా పోటీదారుల గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేయకండి.

## అయితే ఏమి చేయాలి?

***మా పోటీదారులలో ఒకరి దగ్గర గుత్తాధిపత్య నా కళాశాల పాత స్నేహితురాలిని ఒక వాణిజ్య ప్రదర్శన వద్ద కలిసాను.  వ్యాపారం ఎలా జరుగుతుందని ఆమె నన్ను అడిగింది. నేను ఏమి చేయాలి?***

"అంతా బాగుంది" అని ఒక సాధారణమైన, ఏ ప్రత్యేకతాలేని పద్ధతిలో చెబితే ఏ సమస్యా రాదు, కానీ మీ సంభాషణ ఉన్నత స్థాయిలో సాగించండి మరియు అది కేవలం ఒక పోటీదారుతో సాగించే సంభాషణ అయినా కూడా దాన్ని ఇతరులు చూసినప్పుడు ఏదో తిరకాసు వున్నట్లుగా కనిపిస్తుందని తెలుసుకోండి.

## మంచితనం ఫలిస్తుంది

- మేము వ్యాపారం నిర్వహించే దేశాలలో పనిచేస్తున్న నిరోధక మరియు పోటీసంబంధ చట్టాలను పాటించండి. మా వినియోగదారులు, సరఫరాదారులు మరియు పోటీదారులతో న్యాయంగా వ్యవహరించండి. మా ఉత్పత్తుల నాణ్యత మరియు యోగ్యతల ఆధారంగా పోటీపడండి.
- పోటీదారులతో మా వ్యాపార వ్యూహాలు మరియు ప్రణాళికలను గురించి మాట్లాడవద్దు.
- ఒక పోటీదారు, వినియోగదారు లేదా సరఫరాదారుతో ఏ ఒప్పందంలోకి లేదా అవగాహనలోకి ఎప్పుడూ వెళ్ళవద్దు, అది అధికారికం కావచ్చు లేదా అనధికారికం కావచ్చు:
  - పోటీదారులు ఉత్పత్తి ధరలు కలిసి మన ఉత్పత్తులపై ధరలను పెంచుట, నిర్ణయించుట.
  - భూభాగాలు, మార్కెట్లు లేదా వినియోగదారులను విభజించండి.
  - మార్కెట్లోకి మరో కంపెనీ అడుగుపెట్టకుండా అడ్డుకోండి.
  - ఒక వినియోగదారుతో లేదా సరఫరాదారుతో డీల్ చేయడాన్ని తిరస్కరించండి.
  - పోటీ బిడ్డింగ్ ప్రక్రియలో నిమగ్నమవ్వండి.
  - ఉత్పాదనను, అమ్మకాలను లేదా తుది ఉత్పత్తిని నిరోధించండి.
  - కొనుగోలుదారులు వారు కొనాలనుకున్న దానికి జతపడి ఉన్న వేరే దాన్ని వారికి ఇష్టం లేకపోయినా కొనమని బలవంతం చెయ్యండి.
- ప్రజల నుండి వచ్చే వార్తా కథనాలు మరియు వాణిజ్య జర్నల్ వ్యాసాల వంటి పోటీ సంబంధిత సమాచారాన్ని కోరండి.
- మా ప్రకటన, అమ్మకాలు మరియు ప్రచార సామగ్రి విషయంలో న్యాయంగా, వాస్తవంగా మరియు సంపూర్ణతతో ఉండండి.

- **మరింత తెలుసుకోండి**:

- గుత్తాధిపత్య నిరోధక వర్తింపు మార్గదర్శకము

## బహిర్గతం కాని సమాచారం ద్వారా వ్యాపారాన్ని జరపవద్దు

**సామగ్రి ఆధారంగా, ప్రభుత్వేతర (లేదా "లోపలి") సమాచారం ఆధారంగా చేసే వ్యాపారం అన్యాయం మాత్రమే కాదు, అక్రమమని కూడా మేము గుర్తిస్తాము.**

హెర్షె ఉద్యోగులు మరియు డైరెక్టర్లుగా, మనం పని చేసే మన సంస్థ, లేదా సంస్థల గురించి ప్రజలకు తెలియని సమాచారాన్ని మనం పొందవచ్చు. కానీ, ఇది ఎవరినైనా కొనమని, అమ్మమని లేదా స్టాక్‌ను నిలిపి ఉంచమనే విషయంలో ప్రభావితం చేయవచ్చు. ఆ విజ్ఞానం మనల్ని"అంతరంగికులు"గా చేస్తుంది మరియు ఈ "అంతర్గత" సమాచారంపై వర్తకం చేయటం చట్ట వ్యతిరేకం.

అంతర్గత సమాచారంగా పరిగణించబడే సమాచార రకాలను తెలుసుకోండి. ఆ ఉదాహరణలలో విలీనాలు లేదా ఆర్జనలు, అమ్మకాల లేదా ఆదాయాల ఫలితాలు, భావి ఆర్థిక సూచనలు, కార్య నిర్వాహక నిర్వహణా బృందంలో మార్పులు, అనిశ్చిత వ్యాజ్యాలు లేదా ప్రధాన విజయాలు లేదా ఓటములను గురించిన బహిర్గతపరచని సమాచారం ఉంటుంది.

# అంతర్గత సమాచారంగా పరిగణింపబడే సమాచార రకాలను తెలుసుకోండి.

### మంచి పనులు

- సామగ్రి యొక్క అంతర్గత సమాచారంపై ఆధారపడి వ్యాపారం చేయకండి, మరియు ఇతరులు (మీ కుటుంబం మరియు స్నేహితులతో సహా) వర్తకం చేయడానికి రహస్యంగా సమాచారాన్ని అందించకండి. "అంతర్గత సమాచారం రహస్యంగా ఇవ్వటం" కూడా అంతర్గత వర్తక చట్టాల ఉల్లంఘనగా ఉంది.
- ఒక సమాచారం "అంతర్గత" సమాచారంగా పరిగణించబడిందనే విషయాన్ని మీరు నిర్ధారించుకోలేకపోతే, దానిపైన వ్యాపారం చేసే ముందు దాని గురించి న్యాయ విభాగాన్ని అడగండి. సమాచారం ప్రజలకు విడుదల చెయ్యబడిందనే విషయాన్నిమీరు నిర్ధారించుకోలేకపోతే, అది జరగలేదు అనుకుని వ్యవహరించండి.
- మీరు ఒక వర్తక సమయానికి లేదా ప్రత్యేక బ్లాక్ అవుట్ కాలానికి లోబడి ఉంటారని మీకు సలహా ఇవ్వబడితే, ఆ నిషేధాన్ని ఎత్తివేసేవరకు హెర్షె సెక్యూరిటీలలో వ్యాపారం చేయకండి.
- **మరింత తెలుసుకోండి:**
  - అంతరంగిక వర్తక విధానం

### అయితే ఏమి చేయాలి?

***మా సరఫరాదారులలొకరితో జరిగిన సమావేశంలో కొంత సమాచారాన్ని తెలుసుకున్నాను, అది నా బావమరిది పరిశీలనలో ఉన్న కొన్ని స్టాక్ వర్తకాలను ప్రభావితం చేయగలదు. నాకు తెలిసిన విషయాన్ని, దానివల్ల నాకు వ్యక్తిగతంగా లాభం ఉండదు గనుక పంచుకోవచ్చా?***

లేదు. చట్టం మిమ్మల్ని సామగ్రి యొక్క అంతర్గత సమాచారంపై ఆధారపడి స్టాక్ కొనుగోలు లేదా అమ్మకం చేయడం నుండి మాత్రమే కాక, మీ బావమరిది (లేదా ఇంకెవరైనా) వర్తకం చేయడం కోసం మీరు రహస్య సమాచారాన్ని మీరు ఇవ్వటాన్ని కూడా నిషేధిస్తుంది.

## కచ్చితమైన రికార్డులను నిర్వహించండి

**మా రికార్డులను భద్రపరచడంలో మా చిత్తశుద్ధి అనేది వినియోగదారులు, పెట్టుబడిదారులు మరియు వ్యాపార భాగస్వాములలో గల నమ్మకానికి స్ఫూర్తిని కలిగిస్తుంది.**

మా దీర్ఘకాల విజయం చాలావరకు మేము మా వ్యాపారాన్ని ఎంత బాగా నిర్వహిస్తామనే దానిపై ఆధారపడుతుంది. మా రికార్డులు–మా రికార్డులను భద్రపరచడం–మా ఆర్థికపరమైన వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు మా ప్రజలకు చెల్లించటానికి సహాయపడతాయి. కానీ, మా ఆర్థిక ఆరోగ్య పరిస్థితుల గురించిన ఒక చిత్రాన్ని కూడ వారు ఇవ్వగలరు. వారు మమ్మల్ని మా వాటాదారులకు మరియు మదుపరులకు జవాబుదారీగా ఉంచుతారు మరియు మేము ముఖ్యమైన వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవటంలో వారు ప్రాతిపదికగా ఉన్నారు. అందువలన మా వ్యాపార లావాదేవీలను స్పష్టంగా, సంపూర్ణంగా మరియు కచ్చితంగా ప్రతిబింబించే మా రికార్డులు మా కీలకమైన కంపెనీ ఆస్తులుగా ఉన్నాయి.

మాలో ప్రతి ఒక్కరికి మా కంపెనీ పుస్తకాలను, రికార్డులను నమోదు చేయటంలో మరియు నిర్వహించడంలో అంతర్గత నియంత్రణలన్నింటినీ పాటించాలనే ఒక బాధ్యత ఉంది. ప్రతి లావాదేవీలో మీరు, వెల్లడించటానికి కావాల్సిన అవసరాలకు కట్టుబడి ఉంటున్నా, ఆర్థిక స్టేట్‌మెంటును సిద్ధం చేస్తున్నా లేదా సులభంగా ఒక సమయ పత్రాన్ని పూర్తిచేస్తున్నా నిజాయితీగా, కచ్చితంగా మరియు సంపూర్ణతతో ఉండండి. అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలన్నిటి పట్ల అప్రమత్తంగా ఉండండి–మీ వినియోగదారులను మరియు భాగస్వాములను గురించి తెలుసుకోండి మరియు నగదు బదిలీ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికై వారు మా ఉత్పత్తులను ఎలా ఉపయోగిస్తున్నారో అవగాహన చేసుకోండి.



మా రికార్డుల నిర్వహణ మరియు రికార్డుల నిలువవుంచే విధానాలను తెలుసుకునే మరియు అనుసరించే ఒక బాధ్యతను కూడా మీరు కలిగి ఉన్నారు. వెల్లడించమని మీకు తెలియజేయబడే వరకు వర్తమాన లేదా బెదిరింపు వ్యాజ్యానికి చెంది ఉండగలిగే సమాచారాన్ని ఎప్పుడూ వెల్లడించకుండా జాగ్రత్త వహించండి.

### మంచి పనులు



- మా రికార్డులు అన్ని లావాదేవీలను కచ్చితంగా మరియు చక్కగా ప్రతిబింబించేలా ఉన్నాయని నిర్ధారించుకోవటానికి మా అంతర్గత ప్రక్రియలను మరియు నియంత్రణలను పాటించండి.
- వెల్లడించని, రహస్య లేదా నమోదు చేయని నిధులు, అప్పులు లేదా ఆస్తులను వేటిని సృష్టించవద్దు, మరియు మా వ్యాపారానికి సంబంధించిన తప్పుడు రిపోర్టును మరియు తప్పు లక్షణాలు గల సమాచారాన్ని ఎప్పుడూ ఇవ్వవద్దు.
- మా రికార్డుల నిర్వహణ విధానాలకు అనుగుణంగా సమాచారాన్ని భద్రపరచండి, నిల్వయుంచండి, నిర్వహించండి మరియు నాశనం చెయ్యండి.
- ప్రభుత్వం మరియు నియంత్రణ సంస్థల నుంచి సమాచారం కొరకు వచ్చే అన్ని అభ్యర్థనలకూ సహకరించండి మరియు ఏ ప్రభుత్వ ఆడిట్లు లేదా దర్యాప్తులకైనా పూర్తి సహకారాన్ని అందించండి.

- **మరింత తెలుసుకోండి**:

- రికార్డుల నిలుపుదల విధానం

## అయితే ఏమి చేయాలి?

***నేను ఫైనాన్స్ లేదా అకౌంటింగ్‌లో పని చేయటం లేదు. "ఆర్థిక సమగ్రత" నా బాధ్యతేనా?***

అవును. కచ్చితమైన రికార్డుల నిర్వహణ అనేది ఒక బృందం లేదా ఒక శాఖలోని ఉద్యోగం కాదు. ఇది మేము పంచుకునే ఒక బాధ్యత. ఖర్చు నివేదికలు మరియు ప్రయోజనాల నమోదు పత్రం దగ్గరనుండి పరీక్షా సమాచారం మరియు అమ్మకాల రసీదుల వరకు- మా రోజువారీ ఈ లావాదేవీలన్నీ తప్పనిసరిగా నిర్దుష్టంగా, సంపూర్ణంగా మరియు సరిగ్గా నమోదు చేయబడి ఉండాలి.

***నా సహోద్యోగి వాస్తవంగా తనిఖీ చేయకుండా తనిఖీ నివేదికపై సంతకం చేయడాన్ని నేను చూసాను. నేను ఏమి చేయాలి?***

మీరు చూసినదాన్ని మీ మేనేజరుకు న్యాయ విభాగానికి లేదా కన్సర్న్ లైన్ కు రిపోర్ట్ చేయాలి. అతడు వాస్తవంగా తనిఖీ చేయకుండా తనిఖీ నివేదికపై సంతకం చేయటం అనేది రికార్డులను తప్పుగా కల్పించి రాసే ఒక రూపంగా పరిగణించబడుతుంది మరియు మా నియమావళిని అతిక్రమించటం అవుతుంది.

# దిగుమతి, ఎగుమతి మరియు వర్తక అనువర్తిత నిబంధనలను పాటించండి

**మేము మా ఉత్పత్తుల యొక్క ప్రపంచ వాణిజ్యాన్ని పాలించే చట్టాలకు కట్టుబడి ఉంటాము.**

ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం నిర్వహించే యునైటెడ్ స్టేట్స్ మూలస్థానంగా వున్న సంస్థగా, మా ఉత్పత్తుల దిగుమతి మరియు ఎగుమతులను క్రమబద్ధీకరించే అంతర్జాతీయ వాణిజ్య చట్టాలను మేము తెలుసుకోవటం మరియు అనుసరించటం ఎంతో ముఖ్యం. అంతర్జాతీయ సరిహద్దుల గుండా ఉత్పత్తులు, సేవల, సమాచారం లేదా సాంకేతిక పరిజ్ఞానం యొక్క పంపిణీలో మీరు నిమగ్నమై ఉంటే, మీరు వ్యాపారం చేసే దేశాలకు సంబంధించిన అవసరాలను తెలుసుకోవాలని మరియు కట్టుబడి ఉండాలని నిర్ధారించుకోండి. ఒకటి కంటే ఎక్కువ దేశాలలోని చట్టాలు వర్తించవచ్చునని తెలుసుకోండి.

యుఎస్ వాణిజ్య నిషేధాజ్ఞలను లేదా ఆర్థిక ఆంక్షలను ఎదుర్కొంటున్న దేశాలలోని వ్యాపార అవకాశాలను మేము తప్పనిసరిగా జాగ్రత్తగా అంచనా వేయాలి మరియు ఈ మార్కెట్లను పాలించే కఠినమైన నిబంధనలు మదింపు చేయబడ్డాయని నిర్ధారించుకోవటానికి గట్టిగా ప్రయత్నించాలి. అంతేగాక యునైటెడ్ స్టేట్స్ మద్దతునివ్వని బహిష్కరణలలో మేము పాల్గొనము మరియు ప్రోత్సహించము.




## మంచి పనులు



- దిగుమతి లేదా ఎగుమతి కోసం ఉద్దేశించిన ప్రతిదాన్ని నిర్ధారించండి:
  - దేశం మూలం, గమ్యం, అంతిమ వినియోగం మరియు అంతిమ వినియోగదారుపై ఆధారపడి, ముందుగానే, సరిగ్గా వర్గీకరించబడిందా.
  - అవసరమైన అన్ని పత్రాల పత్రబద్ధీకరణ, లేబుల్ చెయ్యటం, లైసెన్స్ ఇవ్వటం, అనుమతులు మరియు ఆమోదాలు కలిసి ఉంటాయి.
- మా సరఫరా క్రమము యొక్క సమగ్రతను నిర్ధారించండి—మా తరపున వ్యాపారాన్ని నిర్వహించే ఇతరులకు మా విధానాలను తెలియచేయండి.
- మీరు ఒక బహిష్కరణలో పాల్గొనమనే ఒక అభ్యర్థనను స్వీకరిస్తే లేదా బహిష్కరణలో మా సంస్థ పరిస్థితి గురించి మిమ్మల్ని అడిగితే, వెంటనే న్యాయ విభాగాన్ని సంప్రదించండి. (మన వ్యాపార భాగస్వాములలో ఒకరు బహిష్కరణలో పాల్గొంటూ ఉండవచ్చునని మీరు తెలుసుకుంటే మీరు న్యాయ శాఖను సంప్రదించటం అంతే ముఖ్యం—అమెరికా చట్టాలు మరియు వారు వ్యాపారం నిర్వహించే దేశాలలోని చట్టాలకు వారు కట్టుబడి ఉండాలని మేము ఆశిస్తాము.)
- చట్టాలు, సంప్రదాయాలు లేదా స్థానిక ఆచారాల మధ్య సంఘర్షణ ఉన్నట్లు కనిపిస్తే, న్యాయ విభాగం లేదా మా ప్రపంచ వర్తకం మరియు కస్టమ్స్ వర్తింపు శాఖ యొక్క ఒక సభ్యుని నుండి సహాయము పొందండి.
- **మరింత తెలుసుకోండి**:
  - వర్తక వర్తింపు మాన్యువల్

# మా సంస్థను కాపాడుతాము

మా ఆస్తులను రక్షిస్తాము

ప్రయోజనాల సంఘర్షణను నివారిస్తాము

మా సంస్థ తరఫున మాట్లాడకూడదు

## మా ఆస్తులను రక్షిస్తాము

**మేము మా భౌతిక, ఎలక్ట్రానిక్ మరియు సమాచార ఆస్తులకు మంచి సేవాధికారులుగా ఉన్నాము.**

మా ఆస్తులలో మా కంపెనీ యజమానిగా ఉండే లేదా వ్యాపారాన్ని నిర్వహించటానికి ఉపయోగించే ప్రతి ఒక్కటీ ఉంటాయి. మాలో ప్రతి ఒక్కరికీ ఈ ఆస్తుల సంరక్షణ జాగ్రత్తగా అప్పగించబడింది, కాబట్టి వాటిని నష్టం, దెబ్బతినటం, దొంగతనం, వృథా మరియు దుర్వినియోగం నుండి కాపాడటంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి.

ఫర్నీచర్, పరికరాలు, పనిముట్లు, జాబితా, కంప్యూటర్ హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్ వేర్ వంటి భౌతిక మరియు ఎలక్ట్రానిక్ ఆస్తులను మీరు మీ ఉద్యోగం చేసేందుకై ఒక క్రమంలో అందజేయబడ్డాయి. ఫోన్లు, కంప్యూటర్లు, ఇమెయిల్ మరియు ఇంటర్నెట్ వంటి ఆస్తులను అప్పుడప్పుడు మీరు వ్యక్తిగతంగా వాడుకోవడం అనుమతించబడింది, కానీ, మీ వాడకం మీరు చేసే పనిలో (మీదిగాని లేదా వేరే ఎవరిదైనాగాని) జోక్యం చేసుకోదని మరియు మా విధానాలను లేదా చట్టాన్ని ఉల్లంఘించదని నిర్ధారించుకోండి.

మీరు మా కంప్యూటర్‌లో రాసేది, పంపేది, డౌన్లోడ్ లేదా నిల్వ చేసేది ఏదైనా అది మా సంస్థ ఆస్తి అని తెలుసుకోండి, మరియు మేము మీ వాడకాన్ని నిరంతరం పరిశీలిస్తాము–మీరు మా కంప్యూటర్లను ఉపయోగిస్తున్నప్పుడు మీ వ్యక్తిగత గోప్యత పట్ల మీకు ఏ ఆశా ఉండకూడదు.

సమాచారం కూడా ఒక ప్రధానమైన ఆస్తి. గోప్యతా సమాచారం మరియు మేధో సంపత్తి అనేది సంస్థ యొక్క గణనీయమైన పెట్టుబడిని మరియు అనేక సంవత్సరాల కృషి ఫలితాన్ని సూచిస్తాయి. మీరు మా ఆస్తులైన వ్యాపార రహస్యాలు, పేటెంట్లు, కాపీరైట్లు, వ్యాపార చిహ్నాలు, వ్యాపార ప్రణాళికలు, ఇంజనీరింగ్ ఆలోచనలు, డేటాబేసు, వినియోగదారుల జాబితాలను కాపాడేందుకు సహాయపడుతున్నప్పుడు, మీరు మా పోటీతత్వ ప్రయోజనానికి కాపాడేందుకు సహాయపడతారు.

## మంచి పనులు



- మా ఆస్తిని కాపాడండి:
  - పాడైన, సురక్షితంకాని లేదా మరమ్మత్తు అవసరమైనదేదైనా ఆస్తి లేదా పరికరాలను గురించి రిపోర్ట్ చేయండి.
  - రుణాలు, అమ్మకం లేదా ఏదైనా ఇవ్వటంపై మీకు అధికారం ఇస్తే తప్ప మీరు ఆ పనులు చేయవద్దు.
- మా కంప్యూటర్లను కాపాడండి:
  - మీకు కేటాయించిన హార్డ్‌వేర్ యొక్క భౌతికపరమైన భద్రతను నిర్ధారించుకోండి. మీ పాస్వర్డు(లు)ను  కాపాడుకోండి.
  - మీ కంప్యూటర్లో అనధికార సాఫ్ట్‌వేర్, అప్లికేషన్లు, హార్డ్‌వేర్ లేదా స్టోరేజ్ పరికరాలను ఇన్స్టాల్ చేయకండి. ఇంకా అనధికార అప్లికేషన్లు లేదా పరికరాల ద్వారా మా నెట్వర్కుకు యాక్సెస్‌ను అనుమతించకండి.
  - లైసెన్స్ లేని సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించకండి లేదా ఇంటివద్ద ఉపయోగించడానికో లేదా మరొకరి ఉపయోగానికో సాఫ్ట్‌వేర్‌కాపీలు తీయకండి.
  - సున్నితమైన వ్యక్తిగత లేదా కార్పొరేట్ సమాచారాన్ని బయటపెట్టే ఫిషింగ్ స్కామ్లు లేదా ఇతర ప్రయత్నాల పట్ల అప్రమత్తతంగా ఉండండి.
  - మీకు సోర్సు తెలిసినప్పటికీ, ఇమెయిల్స్ లో అనుమానాస్పద లింకులను తెరవకండి.
- మా సమాచారాన్ని కాపాడండి:
  - ఒక చట్టబద్ధమైన కారణం ఉన్నప్పుడు మాత్రమే గోప్య సమాచారాన్ని పంచుకోండి. హెర్షె భాగస్వామి కాని వ్యక్తితో దానిని మీరు పంచుకోవాలంటే, ముందుగా వెల్లడించబోనన్న ఒప్పంద పత్రాన్ని పొందండి..
  - హెర్షెతో మీ ఉద్యోగం ముగిసినప్పటికీ కూడా, హెర్షే యొక్క గోప్య సమాచారాన్ని కాపాడండి.
- ఇతరుల సమాచారాన్ని కాపాడండి. మీరు మా సంస్థ గురించిన గోప్య సమాచారాన్ని కాపాడటమే గాక, మేము వ్యాపారం చేసే సంస్థల గోప్య సమాచారాన్ని కాపాడే బాధ్యత కూడా మీకు ఉంది.
- **మరింత తెలుసుకోండి**:

- ఆడిట్ మరియు నిరంతర పర్యవేక్షణ విధానం

## ప్రయోజనాల సంఘర్షణను నివారిస్తాము

**హెర్షె తరపున మేము చేసే వ్యాపార నిర్ణయాలను ప్రభావితం చేసే వ్యక్తిగత ప్రయోజనాలను అనుమతించము.**

పని ప్రదేశం వెలుపల ఏ సమయంలోనైనా మీరు చేసేదానిలో ప్రయోజనాల సంఘర్షణ సంభవించవచ్చు, అది మీరు పనిప్రదేశంలో చేసే పనిలో జోక్యం చేసుకుంటుంది. ఒక వివాదానికి కారణమయ్యే ప్రతి ఒక్క పరిస్థితిని జాబితాలో చేర్చడం సాధ్యం కాదు, కానీ విభేదాలు విలక్షణంగా ఉత్పన్నమయ్యే చోట కొన్నిప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. ఇంకా, సంభవించే అవకాశమున్న ఒక వివాదాన్ని ముందుగానే గుర్తించటం ద్వారా దాన్ని నివారించవచ్చు.

హెర్షెకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు, మీరు మా కంపెనీ యొక్క ఉత్తమ వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకునే విధి మరియు ఒక వివాదం కనిపించినా కూడా నివారించవలసిన విధి మీకు ఉంది. నిష్పాక్షిక వ్యాపార నిర్ణయాలు తీసుకునే మీ నిష్పాక్షికతో లేదా మీ సామర్థ్యంతో రాజీపడగల ఒక వ్యక్తిగత కార్యకలాపం, పెట్టుబడి, ఆసక్తి లేదా సంబంధం ఉందని మీరు కనుగొంటే–లేదా రాజీపడవచ్చునని మీకు కనీసం అనిపించినా–దానిని వెంటనే మీ మేనేజర్‌కు లేదా హెచ్‌ఆర్‌కు లేదా న్యాయ విభాగానికి వెల్లడించండి. వెంటనే వెల్లడి చేస్తే మరియు సరిగా నిర్వహిస్తే అనేక వివాదాలను సులభంగా తప్పించవచ్చు లేదా వాటిని పరిష్కరించవచ్చు.

## అయితే ఏమి చేయాలి?

***మరొక సంస్థ బోర్డులో కూర్చోమని నన్ను సంప్రదించారు. ఈ హోదాను అంగీకరించే ముందు సంస్థలోని ఎవరి నుండైనా నేను ఆమోదాన్ని పొందాలా?***

అవును. మీరు మీ మేనేజరుకు తెలియచేయాలి మరియు పరిస్థితిని సమీక్షించమని మీరు న్యాయ విభాగాన్ని సంప్రదించండి మరియు మీరు ఈ హోదాను అంగీకరించవచ్చా అనేదానిపై మార్గదర్శకాలను అందుకోండి. కొన్నిసార్లు, ఇతర సంస్థల బోర్డులలో పాలుపంచుకోవడం వివాదానికి కారణం కావచ్చు– సంస్థ ఏ రకానికి చెందినది, అది అందించే సేవలని మరియు హెర్షె పట్ల మీ బాధ్యతలపై అది చూపబోయే ఏ ప్రభావాన్నయినా మేము చూడవలసి ఉంది.

## మంచి పనులు



- మీరు ఒకదానిని చూసినప్పుడు అది సంభవించగల వివాదమని తెలుసుకోండి. ఒక వివాదం క్రింది సందర్భాలలో రావచ్చు:
  - మీతో సన్నిహిత వ్యక్తిగత సంబంధాన్ని కలిగిన ఒక వ్యక్తిపై మీరు పర్యవేక్షకుడిగా ఉన్నారు లేదా వారితో వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.
  - మీరు మా సరఫరాదారులు, వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు లేదా పోటీదారులలో ఒకరి వద్ద పెట్టుబడి పెడుతున్నారు.
  - మీ స్వంత సంస్థ లేదా, పోటీపడే సంస్థ కోసం పని చేస్తున్నారు లేదా హెర్షెతో వ్యాపారం చేస్తున్నారు లేదా హెర్షెతో వ్యాపారం చేయాలని కోరుకుంటున్నారు. అటువంటి కంపెనీ కోసం ఒక సలహాదారుని పాత్రలో ఉండడం లేదా డైరెక్టర్ల బోర్డులలో ఒకరిగా ఉండటం కూడా ఒక వివాదానికి దారితీయవచ్చు.
  - మీరు మా అనుమతి లేకుండా హెర్షె పేరును లేదా మా ఆస్తిని లేదా సమాచారాన్ని, ఒక ధార్మిక, వృత్తిపరమైన లేదా కమ్యూనిటీ సంస్థకు తోడ్పడేందుకు ఉపయోగించండి.
  - హెర్షె కోసం ఉద్దేశించబడిన ఒక వ్యాపార అవకాశాన్ని మీకై మీరు తీసుకోవచ్చు.
- గుర్తుంచుకోండి, ప్రతి ప్రయోజనాల వివాద సన్నివేశాన్ని జాబితాలో చేర్చడం సాధ్యం కాదు; ఒక పరిస్థితి వివాదాన్ని సూచిస్తుందనే విషయంలో మీరు కచ్చితంగా లేకపోతే, న్యాయ విభాగాన్ని అడగండి.
- ఏదైనా వాస్తవ లేదా సంభావ్య ప్రయోజనాల సంఘర్షణ లేదా వివాదంగా మారే అవకాశం ఉండగల పరిస్థితులు మీకు కనిపించినట్లయితే మీ మేనేజరుకు మరియు న్యాయ విభాగానికి తెలియచేయండి.
- **మరింత తెలుసుకోండి**:

- గ్లోబల్ కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్ పాలసీ

## మా సంస్థ తరఫున మాట్లాడము

**మేము మా సంస్థ గురించి పంచుకున్న సమాచారం స్థిరమైనదని, కచ్చితమైనదనిగా మరియు సంపూర్ణంగా ఉందని మేము నిర్ధారించుకుంటాము.**

మీరు మీ పదాల శక్తిని, పదాలను పంచుకోగలిగే అనేక మార్గాలను మరియు మావంటి ఒక విశ్వసనీయ సంస్థపై ఆ పదాలకుండే ప్రభావాన్ని గురించి ఆలోచించినప్పుడు, మీరు స్పష్టమైన సందేశాన్ని పంపడానికున్న విలువను అర్థం చేసుకోవటం ప్రారంభిస్తారు.

ఈ కచ్చితమైన మరియు సంపూర్ణమైన సమాచారం ప్రజలకు, నియంత్రణ అధికారులకు, ప్రజలకు, మరియు ఇతరులకు తెలియచేయబడిందని నిర్ధారించుకోవటానికై మా కంపెనీ అధికారిక ప్రతినిధులుగా సేవను అందించేందుకు మేము స్వతంత్ర వ్యక్తులను నియమించాము. మీరు ఆ విధంగే చేసే అధికారాన్ని పొందితే తప్ప, హెర్షె తరపున బహిరంగంగా ఏ ప్రకటనలను చేయవద్దు.

.

### మంచి పనులు



- ఆర్థికవిషయాల సమాచారం కోసం చేసిన అభ్యర్థనలన్నింటినీ ఇన్వెస్టర్ రిలేషన్స్ విభాగానికి నివేదించండి.
- సమాచారం కొరకు చేసిన అన్ని మీడియా విచారణలు మరియు ప్రజా అభ్యర్థనలను కార్పొరేట్ కమ్యూనికేషన్స్ శాఖకు నివేదించండి.
- సమాచారం కొరకు చేసిన ప్రజా అభ్యర్థనలన్నింటినీ మరియు ప్రభుత్వనుండి మరియు నియంత్రణా సంస్థలనుండి వచ్చే విచారణలన్నింటినీ న్యాయ విభాగానికి నివేదించండి.
- సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు:
  - మా కంపెనీ గురించి మీరు వ్యక్తం చేసిన ఏ అభిప్రాయాలనైనా మీ సొంతం అని మరియు అవి మా సంస్థ యొక్క అభిప్రాయాలను ప్రతిబింబించవని స్పష్టంగా చెప్పండి.
  - మా సంస్థ లేదా మా వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు లేదా సరఫరాదారుల గురించిన గోప్యమైన వ్యాపార సమాచారాన్ని బహిర్గతం చేయకండి.
  - గోప్యమైన వ్యాపార సమాచారం, వివక్షాపూరితమైనది లేదా ముప్పును కలిగించేది, భయపెట్టేది, వేధింపు లేదా బెదిరింపువంటిది ఏదీ పోస్ట్ చేయవద్దు.

## అయితే ఏమి చేయాలి?

***ఒక స్వాధీనాన్ని గురించిన పుకారు గురించి మీడియా నన్ను సంప్రదించింది. ఒప్పందం గురించిన చర్చలను నేను కార్యాలయంలో విన్నాను, మరియు నేను విన్నదాని గురించి చెబితే అది మా సంస్థ యొక్క స్టాక్ ధరను పెంచవచ్చు. నాకు తెలిసిన విషయాన్నివిలేకరికి చెప్పాలనుకోవటం ఒక మంచి ఆలోచనేనా?***

కాదు. మీరు హెర్షె తరఫున ఒక అధికారిక ప్రతినిధి అయితే తప్ప, పుకారు మీద వ్యాఖ్యలు చేయకండి. మీ వద్ద గల సమాచారం తప్పుకావచ్చు లేదా అసంపూర్తిగా ఉండి ఉండవచ్చు లేదా అంతర్గత సమాచారం గురించిన సమాచారం కావచ్చు మరియు సంస్థ యొక్క ఒక అధికారిక ప్రతినిధి ద్వారా అత్యుత్తమంగా తెలియచేయపడగలది అయివుండవచ్చు.

***మా సంస్థను విమర్శిస్తూ మరియు మా ఉత్పత్తులు గురించిన తప్పుడు సమాచారం కలిగివున్నఒక బ్లాగ్ పోస్ట్‌ను చూసాను. నాకు ఆ ఉత్పత్తిని గురించిన వాస్తవాలు తెలుసు మరియు తప్పుడు ప్రచారాన్ని ఖండించి నిజాలను చెప్పాలనుకుంటున్నాను—ఒక స్పందనను ఆన్లైన్ లో పోస్ట్ చేయటం మంచిదేనా?***

మీరు ఒక అధికారిక ప్రతినిధి అయివుంటే తప్ప, దాని గురించి మీరు కార్పొరేట్ కమ్యూనికేషన్స్‌కు తప్పకుండా తెలియజేవలసివుంటుంది మరియు ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు ఒక అధీకృత ప్రతినిధిని అనుమతించండి.

# మేము మంచి ప్రపంచ పౌరులము

మంచి కార్యనిర్వాహకునిగా ఉంటాము

మంచితనాన్ని పంచుతాము మరియు వైవిధ్యాన్ని చూపుతాము

## మంచి కార్యనిర్వాహకునిగా ఉంటాము

**మన భూగ్రహం ఎదుర్కొనే సవాళ్ళ యొక్క పరిష్కారంలో మేమొక భాగమని మేము అర్థం చేసుకుంటాము.**

మేము పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించే విధానంలో వ్యాపారాన్ని నిర్వహించటానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాము మరియు వర్తించే అన్ని పర్యావరణ చట్టాలకు మరియు నిబంధనలకు కట్టుబడి ఉంటాము. మేము మా ఉత్పత్తిసౌకర్యాల వద్ద గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం, వ్యర్థాలను తగ్గించడం మరియు నీటి వాడకాన్ని మరియు ఇంధన వాడకాన్ని పరిమితం చేయడం ద్వారా మన పర్యావరణ నష్టాన్ని బాగా తగ్గించడానికై ప్రతిష్టాత్మక లక్ష్యాలను ఏర్పరచుకున్నాము. స్థిరత్వ సవాళ్ళను ఎదుర్కోవడానికి మరియు మా మూలపదార్థాలకు వనరులైన వ్యవసాయ కమ్యూనిటీలను అభివృద్ధిచేయడానికి సాయపడే వ్యూహాలను రూపొందించేందుకు మమ్మల్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకై మా పంచుకోబడిన మంచితనపు కార్యాచరణ ప్రణాళిక సహాయపడుతుంది.

## మంచి పనులు

- వర్తించే అన్ని చట్టాలు, విధానాలు, అనుమతులు మరియు నిబంధనలు వీటిని లక్ష్యంగా చేసుకున్నాయి:
  - వాతావరణాన్ని పరిరక్షించటం.
  - శక్తి, నీరు మరియు సహజ వనరులను పరిరక్షించటం.
  - మా ప్రపంచవ్యాప్త కార్యకలాపాల యొక్క పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం.
- మా కార్పొరేట్ సామాజిక బాధ్యతా ప్రథమచర్యల గురించి మరియు వాటిని అభివృద్ధి పరచటంలో మీరు ఎలాంటి పాత్రను పోషించగలరు అనే దాని గురించి మరింత తెలుసుకోండి.
- **మరింత తెలుసుకోండి**:

- పర్యావరణ మనుగడ సైట్

## ఒక పంచుకోబడే నిబద్ధత

మేము పనులను మరింత మెరుగ్గా చేసే మార్గాల కోసం నిరంతరమూ చూస్తున్నాము. మేము మరింత సమర్థవంతంగా పని చేయటం కోసం మరియు మా కార్బన్ ఉద్గారాలను మరియు మా పర్యావరణ నష్టాన్ని తగ్గించడం లక్ష్యాలను ఏర్పరుచుకున్నాము. రీసైక్లింగ్, వృథాను తగ్గించటం, నీటి వినియోగం మరియు గ్రీన్హౌస్ వాయు ఉద్గారాల తగ్గింపు, స్థిరమైన ప్యాకేజింగ్- జాగ్రత్తగా మనల్ని సంరక్షించే మరియు విలువైన వనరులను కాపాడే భూమిని సంరక్షించడానికి ఇదంతా చేస్తున్నాము. మరింత తెలుసుకోవాలంటే? మా సరికొత్త కార్పొరేట్ సామాజిక బాధ్యత రిపోర్టును చూడండి.



# మంచితనాన్ని పంచుతాము మరియు వైవిధ్యాన్ని చూపుతాము

## కలిసిమెలిసి, మేము మంచి విషయాలను చేస్తాము.

పిల్లలపై మరియు కమ్యూనిటీలపై పెట్టుబడులకు మిల్టన్ హెర్షె దృక్పథం కట్టుబడివుంటుంది. ఒక సంస్థగా, మేము సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే భాగస్వామ్యాలకు కట్టుబడి ఉంటాము, మరియు మేము నివసించే మరియు పని చేసే ప్రాంతంలోని ప్రజలకు, ఇరుగుపొరుగు వారికి ప్రయోజనం కలిగించే ప్రథమచర్యల పట్ల మక్కువతో ఉన్నాము. నర్షింగ్ మైండ్స్ మరియు మా వార్షిక గుడ్ టు గివ్ బ్యాక్ వీక్ వంటి హెర్షెచే ప్రోత్సహించబడే భాగస్వామ్య సామాజిక లక్ష్యాలలో భాగంగా వుండేందుకు మిమ్మల్ని ప్రోత్సహిస్తాము, మరియు కార్పొరేట్ స్థాయిలో మీరు మా లోకోపకార భాగస్వామ్యాల మరియు ఉద్యోగులు పాలుపంచుకునే కార్యక్రమాల ద్వారా హెర్షే తోడ్పాటునిచ్చే ఒకటి లేదా అనేక ప్రథమచర్యలలో పాల్గొనడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తాము.

వ్యక్తిగత స్థాయిలో  వైవిధ్యంగా ఉండమని మేము ఉద్యోగులను కూడా ప్రోత్సహిస్తున్నాము. స్వచ్ఛందంగా మీరు చేసే ధార్మిక మరియు రాజకీయ కార్యకలాపాలలో మీ ప్రమేయానికి మేము మద్దతునిస్తాము, కానీ సాధారణంగా, మీరు మీ సొంత సమయం మరియు మీ స్వంత ఖర్చులతో అలా చేసే మీ కార్యక్రమాలు చట్టబద్ధంగా మరియు మా విధానాలను అనుగుణంగా ఉన్నాయా అని అడుగుతాము. మీరు ముందుగా ఆమోదం పొందితే తప్ప, మీ తదుపరి వ్యక్తిగత స్వచ్ఛందసేవా కార్యకలాపాలకు సంస్థ నిధులను లేదా ఆస్తులను దయచేసి ఉపయోగించవద్దు లేదా దానం చేయవద్దు.

ఉద్యోగులు తమ కమ్యూనిటీలలో మంచితనాన్ని పంచుకునేందుకు వారి వ్యక్తిగత ప్రయత్నాలకు మద్దతునివ్వటానికి లాభాపేక్షలేని బహుమతులు, నిధులు మరియు స్వచ్ఛంద సమయానికి చెల్లింపు వంటి సంస్థవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను మరియు ప్రయోజనాలను మేము అందిస్తాము. ఈ కార్యక్రమాలు మరియు విధానాలపై మరింత సమాచారం కొరకు csr.hersheys.comను చూడవచ్చు.

హెర్షె రాజకీయాలలో పాలుపంచుకోదు మరియు హెర్షె రాజకీయ యాక్షన్ కమిటీ (పిఎసి) ద్వారా కార్పొరేట్ రాజకీయ కార్యకలాపాలను మాత్రమే చేపడుతుంది. మేము సమాఖ్య, రాష్ట్ర లేదా స్థానిక అభ్యర్థుల సహకారాలకు మీరు చెల్లించినదానిని తిరిగి చెల్లించము.

## మంచి పనులు

- మేము మీకు చాలా అర్థవంతమైన పద్ధతిలో లేదా పద్ధతులలో తిరిగి ఇవ్వడం ద్వారా మిల్టన్ హెర్షే వారసత్వాన్ని నిర్మిస్తాము.
- హెర్షె-ప్రాయోజిత ఉద్యోగి ఒడంబడిక మరియు అంటే గుడ్ టు గివ్ బ్యాక్ వంటి లోకోపకార ప్రయత్నాలలో పాలుపంచుకోండి.
- లాభాపేక్షలేని బహుమతులను, నిధులను వినియోగించడం ద్వారా మీ వ్యక్తిగత లోకోపకార బహుమతులను మరియు స్వచ్ఛందసేవా తత్వాన్ని గరిష్ఠంగా పెంచుకోండి.
- **మరింత తెలుసుకోండి**:

- సిఎస్ఆర్ వెబ్‌సైట్

## ఒక పంచుకోబడే నిబద్ధత

ఒక మంచి పొరుగువానిగా ఉంటే మాత్రమే సరిపోదు. మేము ఒక మంచి భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నాము. కేవలం మేము అక్కడ ఉన్నాము కాబట్టి మేము వ్యాపారాన్ని నిర్వహించే చోట కమ్యూనిటీలను మరింత మెరుగుపరచాలని అనుకుంటున్నాం. 2020 నాటికి 1 మిలియన్ మెదళ్ళను పెంచిపోషించే మా లక్ష్యం నుండి, వార్షిక గుడ్ టు గివ్ బ్యాక్ వీక్ అనే కార్యక్రమము వరకు, అంటే ఆకలి బాధలను ఇప్పుడే ఆపండి అనే కార్యక్రమం, మా వార్షిక యునైటెడ్ వే ప్రచారం ద్వారా నిధులను సేకరించడం, మిల్టన్ హెర్షే స్కూల్ వద్ద ప్రాజెక్ట్ ఫెలోషిప్‌తో మార్గదర్శనం చేయటం వంటి గొప్పవైన లాభరహిత కార్యక్రమాల కోసం మేము అందించే సేవలలో మేము కేవలం అందించటమే కాదు, మేము అత్యుత్తమైన విధంగా తిరిగి ఇస్తాము. మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నారా? మా సరికొత్త కార్పొరేట్ సామాజిక బాధ్యత రిపోర్టును చూడండి.

## అయితే ఏమి చేయాలి?

***నా స్నేహితుడు ఒక స్థానిక స్వచ్ఛంద సంస్థలో సభ్యునిగా ఉన్నారు మరియు రాబోయే హెర్షె ఉత్సవం కోసం అది ఉత్పత్తులను లేదా నగదును దానమిస్తుందా అని అడిగాడు. నేను అలా చేయటానికి ఒప్పుకోవచ్చా?***

వద్దు. మీకు ఇటువంటి ఒక అభ్యర్థన వస్తే, మా కార్పొరేట్ ఇచ్చేవాటిని గురించిన మరియు ఉత్పత్తి విరాళాల గురించిన మార్గదర్శకాలను గురించి మరింత తెలుసుకోవడానికి దయచేసి ఆ స్వచ్ఛంద సంస్థను హెర్షే సిఎస్ఆర్ బృంద సభ్యునితో అనుసంధానించండి.

# మా మంచితనాన్ని మేము నమ్ముతాము

హెర్షె కథ యొక్క తదుపరి అధ్యాయం? ఇప్పుడు మనలో ప్రతిఒక్కరి బాధ్యత.

"మంచి కంపెనీలో ఉండటం" గురించి మేము మాట్లాడేటప్పుడు, మా నిర్వహణా సూత్రాలకు గట్టిగా కట్టుబడి ఉండేందుకు మరియు మా సమగ్రత యొక్క అత్యున్నత ప్రమాణాల యొక్క పరస్పర జవాబుదారీతనానికి కట్టుబడి వుండేందుకు మా సహోద్యోగులు మరియు వ్యాపార భాగస్వాములు పని చేయడం అని మా అర్థం. ఇది కేవలం వ్యాపార నిర్మాణం చేయడమే కాదు, విశ్వాసాన్ని కూడా రూపొందించే ఒక నైతిక పునాదిని నిర్మించడం మరియు వ్యాపారంలో పాలుపంచుకోవడం గురించి. ప్రతిచోటా ప్రజలకు మంచిని కలిగించే ప్రతి పనిని చేయండి.

మీకు మా నియమావళి లేదా మా విధానాల గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, దయచేసి న్యాయ విభాగ, నిర్వహణ లేదా కన్సర్న్ లైన్ సభ్యుడిని సంప్రదించండి.

*కార్యనిర్వాహణాధికారుల లేదా డైరెక్టర్ల కోసం మా నియమావళి ద్వారా చేసే ఏదైనా సవరణ లేదా మాఫీని డైరెక్టర్ల బోర్డు లేదా ఒక కమిటీ బోర్డు మాత్రమే మంజూరు చేస్తుంది మరియు చట్టపరంగా అవసరమైనప్పుడు అది బహిరంగంగా వెల్లడి చేయబడుతుంది. మేము మా నియమావళికి లేదా కంపెనీ విధానాలకు ఏ సమయంలోనైనా ఏకపక్షంగా మార్పులు చేసే హక్కును నిలిపివుంచుకున్నాము.*

*ప్రజా సమస్యల గురించి లేదా తమ ఉద్యోగ నియమ నిబంధనలకు సంబంధించి పాలుపంచుకునే కొన్ని ప్రత్యేకమైన కార్యకలాపాల గురించి బహిరంగంగా మాట్లాడే హక్కుల కోసం ఉద్యోగులకు హెర్షె మద్దతునిస్తుంది. జాతీయ కార్మిక చట్టం యొక్క సెక్షన్ 7 క్రింద సురక్షితం చేయబడిన వేతనాల సంబంధ చర్చలు, పని గంటలు, పని చేసే పరిస్థితులు, ఆరోగ్య విపత్తులు మరియు భద్రతా సమస్యల వంటి సంఘటిత కార్యకలాపాలలో పాలుపంచుకునే హక్కును పరిమితం చేయడం లేదా జోక్యం చేసుకోవడం ఈ నియమావళి యొక్క లేదా మా విధానాలలో దేనియొక్క ఉద్దేశము కాదు.*